తరంగాలు

రిపోర్టర్లు కావలెను

అతి తక్కువ కాలంలో తెలుగు రాష్ట్రాల్లో అత్యంత ప్రజాదరణ పొందుతున్న ' తరంగాలు ' జాతీయ దినపత్రిక నందు పనిచేయుటకు తెలంగాణ, ఆంధ్రప్రదేశ్‌లోని అన్ని జిల్లాలోని అన్ని మండలాల నుండి రిపోర్టర్లు కావలెను.

సంప్రదించండి...

94949 23460



ఎడిటర్ : రత్నం నాగరాజు

RNI . TELTEL / 2022 / 83463

జాతీయ దిన పత్రిక

# తరంగాలు

Tharangalu Daily News Paper

ప్రతి అక్షరం.... సామాన్యుడి అస్త్రం...

హైదరాబాద్

ఆదివారం

15 డిసెంబర్ 2024

సంపుటి : 02

సంచిక : 177

పేజీలు : 12

వెల రూ.5.00

Epaper : WWW.tharangalu.comEpa

Published From: Hyderabad,Circulated: Hyderabad,Nalgonda,Khammam,Rangareddy,sangareddy,Warangal,Kurnool,Kadapa,Amaravathi,Krishna




## నేటి నుంచి గ్రూపు-2 పరీక్షలు

- పూర్తి ఏర్పాట్లు చేసిన అధికారులు
- తెలంగాణ వ్యాప్తంగా 1,368 పరీక్షా కేంద్రాలు

**హైదరాబాద్, తరంగాలు**

రాష్ట్ర వ్యాప్తంగా రేపు, ఎల్లుండి గ్రూప్-2 పరీక్షలు నిర్వహించనున్నారు. ఈ పరీక్షల నిర్వహణకు సంబంధించి టీజీపీఎస్సీ అధికారులు ఏర్పాట్లు పూర్తి చేశారు. తెలంగాణ వ్యాప్తంగా 1,368 పరీక్షా కేంద్రాలను -మిగతా 2 లో



- 98 శాతం కులగణన పూర్తి
- ప్రభుత్వం ఇస్తున్న గ్యారెంటీలు పేదలకే అందుతున్నాయ్
- అమ్మలా ఉండే తెలంగాణ తల్లినే తెచ్చుకున్నాం
- రైతాంగ పోరాటంలో తెగువ చూపిన దొడ్డి కొమురయ్య
- కురుమ భవన ప్రారంభ కార్యక్రమంలో సిఎం రేవంత్ రెడ్డి
- ఎస్సీ వర్గీకరణ విషయంలో ప్రభుత్వం చిత్తశుద్ధితో ఉంది
- ఎట్టిపరిస్థితుల్లో ఎస్సీ కులాలకు అన్యాయం చేయను
- అందరికీ న్యాయం చేసే బాధ్యత నాదే
- గ్లోబల్ మాదిగ డే కార్యక్రమంలో సిఎం

## దేశానికే ఆదర్శంగా కులగణన



**హైదరాబాద్, తరంగాలు**

కాంగ్రెస్ ప్రభుత్వం ఇస్తున్న గ్యారెంటీలు పేదలకే అందుతున్నాయని సీఎం రేవంత్? రెడ్డి తెలిపారు. అమ్మలా ఉండే తెలంగాణ తల్లినే తెచ్చుకున్నామని అన్నారు.. ఆ విగ్రహం మన అమ్మకు, అక్కకు ప్రతిరూపమని పేర్కొన్నారు. దేశానికే ఆదర్శంగా కులగణన చేపడుతున్నామని వివరించారు. 98 శాతం కులగణన జరిగిందని వెల్లడించారు. హైదరాబాద్?లోని కోకాపేట్?లో కురుమ భవన ప్రారంభ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా రేవంత్ రెడ్డి పాల్గొన్నారు. -మిగతా 2 లో



### కాంగ్రెస్ నిర్లక్ష్యం గురుకుల పాలిట శాపం

- ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న విద్యార్థిని పరామర్శించిన హరీశ్‌రావు
- వరుస ఘటనలతో విద్యార్థుల తల్లిదండ్రుల్లో కలవరం
- కనీసం నాణ్యమైన ఆహారాన్ని కూడా అందించలేరా..? - హరీశ్‌రావు

**హైదరాబాద్, తరంగాలు**

విద్యార్థుల ఆరోగ్యాలపై కాంగ్రెస్ ప్రభుత్వం నిర్లక్ష్యం చేస్తుందని, తద్వారా విద్యార్థులు ప్రాణాలు సంకటంగా మారాయని మాజీ మంత్రి తన్నీరు హరీశ్‌రావు -మిగతా 2 లో



### రాజ్యాంగం స్థానంలో మనుస్మృతి ఉండాలి

-బీజేపీ రాజ్యాంగాన్ని రక్షిస్తాననడం విడ్డూరం

-లోక్‌సభలో ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ వ్యాఖ్య

**న్యూఢిల్లీ, తరంగాలు**

రాజ్యాంగం స్థానంలో మనుస్మృతి ఉండాలని వీడీ సావర్కర్ చెబితే ఇప్పుడు బీజేపీ నేతలు రాజ్యాంగాన్ని రక్షిస్తామని అనడం విడ్డూరంగా ఉందని లోక్‌సభలో ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ -మిగతా 2 లో



### సినిమా ఎప్పుడూ భావోద్వేగాల యుద్ధభూమే

దేశభక్తి, ఐక్యతను సినిమా ప్రేరేపిస్తుంది


అల్లు అర్జున్‌ను కావాలనే అరెస్టు చేశారు

కేంద్ర హెూంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్

సీఎం రేవంత్ రెడ్డికి బండి సంజయ్ కౌంటర్!

**హైదరాబాద్, తరంగాలు**

కేంద్ర హెూంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ మరోసారి అల్లు అర్జున్‌కు మద్దతుగా మాట్లాడారు. అదే సమయంలో సీఎం రేవంత్ రెడ్డికి కౌంటర్ ఇచ్చారు. "సినిమావాళ్లు చేసేది పక్కా బిజినెస్. హీరోలు డబ్బులు పెడుతున్నారు.. ఆ తర్వాత సంపాదించుకుంటున్నారు. -మిగతా 2 లో



## మార్చి 3నుంచే ఇంటర్ పరీక్షలు!!

- తెలంగాణలో ఇంటర్ పరీక్షల షెడ్యూల్ ఖరారు!
- పరీక్షల తేదీలపై కసరత్తు చేస్తున్న అధికారులు
- అధికారికంగా ప్రకటన వెలువడడమే తరువాయి

**హైదరాబాద్, తరంగాలు**

ఇంటర్ పరీక్షల నిర్వహణపై తెలంగాణ ప్రభుత్వం ఫోకస్ పెట్టిందని, షెడ్యూల్ ఖరారు చేసే అంశం తుది దశలో ఉందని అధికార వర్గాలు తెలిపాయి. షెడ్యూల్ దాదాపుగా ఖరారైందని వివరించాయి. వచ్చే వారంలో అధికారికంగా షెడ్యూల్ విడుదలయ్యే అవకాశం ఉందని తెలుస్తోంది. అనధికారిక సమాచారం ప్రకారం.. -మిగతా 2 లో



### మొదలైన ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారుల సర్వే

- డిసెంబర్ 31 వరకు పూర్తి
- పలు జిల్లాల్లో మార్గ దర్శకాలను జారీచేసిన కలెక్టర్లు

**హైదరాబాద్, తరంగాలు**

తెలంగాణ వ్యాప్తంగా ఇందిరమ్మ ఇళ్ల లబ్దిదారుల ఎంపిక సర్వే మొదలైంది. శనివారం నుంచి మొదలైన ఈ సర్వే, డిసెంబర్ 31 వరకు జరగనుంది. దరఖాస్తుదారుల ఇళ్లకు వెళ్లి యాప్‌లో వివరాలు నమోదు చేస్తున్నారు. ఇప్పటికే గ్రామాలు, పట్టణ ప్రాంతాల్లో సమావేశాలు నిర్వహించిన జిల్లా కలెక్టర్లు అందుకు -మిగతా 2 లో

## దేశ ఐక్యతకు రాజ్యాంగమే ఆధారం



దేశాభివృద్ధిలో మహిళల పాత్ర ఎనలేనిది

- దానిని దెబ్బతీసేందుకు విషబీజాలు
- భారత రాజ్యాంగానికి 75 ఏళ్లు పూర్తి
- ఇవి యావత్ దేశం గర్వపడే క్షణాలు
- ప్రధాని మోదీ కీలక వ్యాఖ్యలు

**న్యూఢిల్లీ, తరంగాలు**

భారత రాజ్యాంగం ఎన్నో దేశాలకు స్ఫూర్తిగా నిలిచిందని ప్రధాని మోదీ అన్నారు. ఎందరో మహానుభావులు కలిసి మన రాజ్యాంగాన్ని రచించారని చెప్పారు. రాజ్యంగాన్ని ఆమోదించి 75 ఏళ్లు పూర్తయిన సందర్భంగా లోక్‌సభలో నిర్వహించిన ప్రత్యేక చర్చలో మోదీ మాట్లాడారు. ప్రజాస్వామ్య పండుగను ఘనంగా నిర్వహించుకుంటున్నామని, ఇవి దేశం గర్వపడే క్షణాలని అన్నారు. "దేశాభివృద్ధిలో మహిళల పాత్ర ఎనలేనిది. దేశ అధ్యక్షురాలిగా ఆదివాసీ మహిళ ఎన్నికయ్యారు. మహిళలకు అన్ని రంగాల్లోనూ గౌరవం దక్కాలి. మన రాజ్యాంగం మహిళలకు అన్ని విధాలుగా అండగా నిలిచింది. దేశం అభివృద్ధి -మిగతా 2 లో

తరంగాలు జాతీయ దిన పత్రిక RNI. TELTEL / 2022 / 83463 Tharangalu Daily News Paper

# రాజ్యాంగం స్థానంలో మనుస్మృతి ఉండాలి

(మొదటి తరువాయి)

వ్యాఖ్యానించారు. రాజ్యాంగంపై లోక్‌సభలో జరుగుతున్న చర్చలో రాహుల్ పాల్గొన్నారు. రాజ్యాంగంలో అసలు భారతీయతే లేదనీ, దాని స్థానంలో మనుస్మృతి ఉండాలని ఆర్?ఎస్ఎస్, బీజేపీ సిద్ధాంతకర్త వీడీ సావర్కర్ చెప్పిన మాటలను రాహుల్ గుర్తు చేశారు. ఏకలవ్యుడి బొటనవేలిని ద్రోణుడు నరికించినట్లే అదానీ, అంబానీ లాభం కోసం చిన్న వ్యాపారుల వేలిని బీజేపీ కత్తిరించిందని రాహుల్ వ్యాఖ్యానించారు. అగ్నివీర్, ప్రశ్నపత్రాల లీక్‌ల ద్వారా యువత బొటనవేలిని కత్తిరించారని మండిపడ్డారు. మద్దతుధర కోసం ఉద్యమిస్తున్న రైతుల బొటనావేలిని కత్తిరించారని దుయ్యబట్టారు. సామాజిక, ఆర్థిక సమానత్వం లేకుంటే రాజకీయ సమానత్వం ఉండదని అంబేడ్కర్ చెప్పారన్న రాహుల్, కులగణనతో సమానత్వం వైపు అడుగులేస్తామని తెలిపారు. మతం, జాతి, కులం, లింగం లేదా జన్మస్థలం ఆధారిత వివక్షను నిషేధించాలని రాజ్యాంగం చెబితే బీజేపీ మాత్రం విద్వేషాన్ని వ్యాప్తి చేస్తోందని తెలిపారు. మనుస్మృతి వంటి ప్రాచీన విధానాలతోనే దేశం నడవాలని బీజేపీ కోరుకుంటోందని ఆరోపించారు. రాజ్యాంగం గురించి, భారతదేశాన్ని ఎలా నడపాలని ఆర్ఎస్ఎస్ సుప్రీం లీడర్ సావర్కర్ భావించారో చెబుతూ నా ప్రసంగాన్ని ప్రారంభించాలను కుంటున్నాను. "రాజ్యాంగంలో చెత్త విషయం ఏమిటంటే, దానిలో భారతీయత ఏమీ లేదు. మనుస్మృతి అనేది మన హిందూ దేశానికి వేదాల తర్వాత అత్యంత పూజనీయమైనది. మన ప్రాచీన కాలం నుంచి మన సంస్కృతి, ఆచారాలు, ఆలోచనలు, ఆచరణలకు ఆధారమైంది." ఇవి సావర్కర్ చెప్పిన మాటలు. సావర్కర్ తన రచనల్లో మన రాజ్యాంగంలో భారతీయత ఏమీ లేదని స్పష్టంగా చెప్పారు. రాజ్యాంగాన్ని మనుస్మృతితో భర్తీ చేయాలని ఆయన చెప్పారు. దానికి వ్యతిరేకంగానే మేం పోరాటం చేస్తున్నామన్నారు. మరోవైపు, భారత్‌లో అందరికీ సమాన ఓటు హక్కు ఉన్నప్పటికీ ఇక్కడ మైనారిటీలకు ఎలాంటి హక్కులు ఉండడం లేదని దుష్ప్రచారం చేయడం సరికాదని పార్లమెంటరీ వ్యవహారాల మంత్రి కిరెన్ రిజిజూ విపక్షాలకు హితవు పలికారు. 75 ఏళ్ల రాజ్యాంగ ప్రస్తానంపై లోక్‌సభలో జరుగుతున్న చర్చలో మాట్లాడిన రిజిజూ మైనారిటీల సంక్షేమం కోసం కాంగ్రెస్‌తోపాటు ప్రభుత్వాలు కూడా ఎంతో కృషి చేశాయని చెప్పారు. ఇప్పుడు విపక్షాలు వారి వ్యాఖ్యలతో అంతర్జాతీయంగా భారత్ ప్రతిష్ఠను దిగజార్చవద్దని హితవు పలికారు. భారత్‌లో మైనారిటీలకు చట్టబద్ధమైన భద్రత ఉందన్న మంత్రి ప్రభుత్వం ఆ నిబంధనకు కట్టుబడి ఉందని వివరించారు. ఐరోపా దేశాల్లో 48 శాతం మైనారిటీలు, ముఖ్యంగా ముస్లింలు వివక్ష ఎదుర్కొంటున్నారని ఒక సర్వేలో తేలిందన్నారు. ఫ్రాన్స్, స్పెయిన్ దేశాల్లో బురా?లు ధరించిన ముస్లింలపై అభ్యంతరం వ్యక్తం అవుతోందని గుర్తుచేశారు. పాకిస్థాన్, బంగ్లాదేశ్, అఫ్గానిస్థాన్‌లోని సిక్కులు, హిందువులు, క్రైస్తవుల పరిస్థితి ఎలా ఉందో అందరికీ తెలిసిందేనని వివరించారు. టిబెట్‌లో అయినా మయన్మార్, శ్రీలంక, బంగ్లాదేశ్, పాకిస్థాన్, అఫ్గానిస్థాన్‌లో అయినా- మైనారిటీల పట్ల అణచివేత జరిగితే, వారికి ఏదైనా కష్టం వస్తే వారు రక్షణ పొందేందుకు మొదట వచ్చే దేశమేదైనా ఉందంటే అది భారతదేశమే. ఇది సురక్షితం కాబట్టే ఇక్కడకు వస్తారు. అలాంటప్పుడు ఈ దేశంలో మైనారిటీలకు భద్రత లేదని ఎలా అంటారు ? మైనారిటీ, మెజారిటీ వ్యక్తుల మధ్య, ప్రతీ ఇంట్లో ప్రతీ కుటుంబంలో చిన్న చిన్న గొడవలు రావడం సహజం. అంతమాత్రాన దేశ ప్రతిష్టను దెబ్బతీసే మాటలు మాట్లాడకూడదు. ఒక పార్టీ కోసం ఈ మాట చెప్పడం లేదు, దేశం కోసం చెబుతున్నారాణి అన్నారు.

# దేశానికే ఆదర్శంగా కులగణన

(మొదటి తరువాయి)

ఈ సందర్భంగా కురుమల నిజాయితీని, గొప్పతనాన్ని ముఖ్యమంత్రి కొనియాడారు. కురుమలు అత్యంత నమ్మకస్తులని తాను ఎప్పుడూ చెబుతూ ఉంటానని, ఊళ్లో భూమి అమ్ముకోవాలంటే ముందు కురుమలకు అమ్ముకోవాలని చెబుతుంటానని తెలిపారు. పార్లమెంటులో కూడ కురుమ సోదరుల ప్రాతినిధ్యం పెంచుతామని చెప్పారు."కురుములకు భూమి అమ్మితే డబ్బు నడుముకు కట్టుకుని తెచ్చి ఇస్తారు.. వారు ఇచ్చిన డబ్బును లెక్కపెట్టుకోవాల్సిన అవసరం లేదు. దొడ్డి కొమురయ్య ఆనాడు రైతాంగ పోరాటంలో తెగువ చూపారు. దొడ్డి కొమురయ్య రైతాంగ పోరాటాన్ని ముందుండి నడిపారు. కురుమలు తెలంగాణ పునర్?నిర్మాణంలో భాగస్వాములు కావాలనేది ప్రభుత్వ కోరిక. ఈ కురుమ భవనం విద్యకు వేదిక కావాలని అన్నారు. కురుమలకు, యాదవులకు రెండేసి చొప్పున ఎంపీ సీట్లు ఇచ్చామని ముఖ్యమంత్రి రేవంత్? రెడ్డి గుర్తు చేశారు. కురుమలను గెలిపించుకోవాల్సిన బాధ్యత వారిపైనే ఉందన్నారు. గెలవకపోతే టికెట్లు ఎందుకు ఇచ్చారని ప్రశ్నలు వస్తాయని చెప్పారు. కర్ణాటక సీఎం సిద్ధరామయ్య కురుమ వర్గానికి చెందిన వ్యక్తినేనని సీఎం రేవంత్? రెడ్డి తెలిపారు. ఎస్సీ వర్గీకరణ విషయంలో రాష్ట్ర ప్రభుత్వం చిత్తశుద్ధితో ఉందని సీఎం రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు. ఎట్టిపరిస్థితుల్లో ఎస్సీ కులాలకు అన్యాయం చేయనని, రిజర్వేషన్ల విషయంలో అందరికీ న్యాయం చేసే బాధ్యత తనదేనని తెలిపారు. హైదరాబాద్ లోని హెూటల్ దసపల్లాలో గ్లోబల్ మాదిగ డే %-% 2024 కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అనేక ఆసక్తికర విషయాలను పంచుకున్నారు. తరాల నుంచి ఎస్సీ వర్గీకరణ కోసం ఓ వర్గం చేస్తున్న పోరాటానికి మద్ధతుగా.. ఇటీవల సుప్రీం కోర్టు నుంచి సానుకూల తీర్పు వెలువడింది. దానిని ప్రస్తావించిన సీఎం రేవంత్ రెడ్డి.. తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రాగానే సుప్రీంకోర్టులోని మాదిగ ఉపకులాల రిజర్వేషన్ల కేసులో బలమైన వాదనలు వినిపించినట్లు వెల్లడించారు. ఎస్సీ ఎస్టీ డిక్లరేషన్ లో కాంగ్రెస్ పార్టీ మాదిగ కుల ఉపకులాల రిజర్వేషన్లపై స్పష్టమైన విధానాన్ని తెలియజేసిందని తెలిపారు.ఎస్సీ వర్గీకరణ అంశంపై ఎన్నికల సమయంలోనే తమ అగ్రనేత రాహుల్ గాంధీ స్పష్టమైన ప్రకటన చేశారని గుర్తు చేసిన సీఎం రేవంత్ రెడ్డి.. మాదిగలకు సంబంధించి అనుకూల నిర్ణయం తీసుకుంటామని ప్రకటించారు. సుప్రీంకోర్టు వెలువరించిన తీర్పు దానంతట అదే రాలేదని వ్యాఖ్యానించిన సీఎం రేవంత్ రెడ్డి.. మాదిగలకు అనుకూలంగా తీర్పు రావటంలో రాష్ట్ర ప్రభుత్వం ఎంతో క్రియాశీలక పాత్ర పోషించిందన్నారు. మంత్రి దామోదర రాజనర్సింహ గారి నేతృత్వంలో ప్రత్యేకంగా న్యాయవాదులను నియమించి వాదనను వినిపించినట్లు తెలియజేశారు. ఎస్సీ వర్గీకరణకు సుప్రీంకోర్టు అనుకూలంగా తీర్పు విలువరించటంతో ఇక రాత్రష్ట ప్రభుత్వం సైతం ఆ తీర్పును తూచా తప్పకుండా అమలు చేస్తుందని శాసనసభ వేదిక ప్రకటించినట్లు సీఎం తెలిపారు. తెలంగాణ సమస్యలానే ఎస్సీ వర్గీకరణ సమస్యను జఠిలంగా మారిపోయిందన్న సీఎం రేవంత్ రెడ్డి.. ప్రజల ఆకాంక్ష మేరకు ప్రభుత్వాలు నిర్ణయం తీసుకుని అమలు చేయాల్సిన అవసరాన్ని గుర్తు చేశారు. తరాలుగా మాదికలు ఆకాంక్షిస్తున్నట్లుగా రిజర్వేషన్ల వర్గీకరణ అంశంలో న్యాయం ఉందని.. వారికి న్యాయం చేయాలని ఆలోచన తమ ప్రభుత్వానికి ఉందని తెలిపారు. తెలంగాణలో ఎస్సీ వర్గీకరణను అమలు చేసేందుకు ప్రభుత్వం ఇప్పటికే కార్యచరణ మొదలుపెట్టిందని సీఎం రేవంత్ రెడ్డి వెల్లడించారు. న్యాయపరమైన చిక్కులు ఎదురుకాకుండా వర్గీకరణను అమలు చేసేందుకు చేపట్టాల్సిన విధివిధానాలు పై అధ్యయనం చేసేందుకు అధ్యయనం చేస్తున్నామని, అందుకు మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి నేతృత్వంలో మంత్రివర్గ ఉప సంఘాన్ని నియమించినట్లు తెలియజేశారు. 60 రోజుల్లో నివేదిక ఇవ్వాలని జ్యూడిషియల్ కమిషన్ సైతం నియమించినట్లు వెల్లడించారు.

# దేశ ఐక్యతకు రాజ్యాంగమే ఆధారం

(మొదటి తరువాయి)

చెందాలని ప్రతి ఒక్కరూ కోరుకుంటున్నారు. ఈ దేశాన్ని వికసిత్ భారత్‌గా మార్చాలి. ప్రజల మధ్య ఐకమత్యం దేశాభివృద్ధిలో కీలక పాత్ర పోషిస్తుంది. భిన్నత్వంలో ఏకత్వం మనదేశ గొప్ప విధానం. స్వాతంత్ర్యం వచ్చిన తర్వాత స్వార్థపరుల వల్ల అనేక కష్టాలు పడ్డాం. బానిస మనస్తత్వంతో ఉన్నవాళ్లు దేశాభివృద్ధికి ఆటంకం కలిగించారు. దేశ ఐక్యతను దెబ్బతీసేందుకు కొందరు విషబీజాలు నాటారు" అని మోదీ అన్నారు. ఉపాధిని వెతుక్కుంటూ పేదలు పలు ప్రాంతాలకు వెళ్తారని, పేదలకు ఇబ్బంది లేకుండా 'వన్ నేషన్ - వన్ రేషన్ కార్డ్' విధానాన్ని తీసుకొచ్చామని చెప్పారు. "పేదలు ఎక్కడున్నా రేషన్ సులువుగా తీసుకోలగాలి. ఆయుష్మాన్ కార్డు ద్వారా ఉచితంగా వైద్య చికిత్స అందిస్తున్నాం. డిజిటల్ ఇండియా దిశగా దేశాన్ని ముందుకు తీసుకెళ్తున్నాం. మన రాజ్యాంగం అన్ని భాషలను గౌరవించింది. రాష్ట్రాల మాతృభాషల అభివృద్ధికి అనేక కార్యక్రమాలు చేపట్టాం. మాతృభాషలో చదివిన పిల్లల్లో సమగ్ర వికాసం సాధ్యపడుతుంది" అని మోదీ అన్నారు. "మన రాజ్యాంగ ఔన్నత్యాన్ని దెబ్బతీసేందుకు, రాజ్యాంగ నిర్మాతల కృషిని మట్టిపాలు చేసేందుకు కాంగ్రెస్ పార్టీ ప్రయత్నించింది. భిన్నత్వంలో ఏకత్వ భావనను ఆ పార్టీ అర్థం చేసుకోలేదు. రాజ్యాంగ శక్తి, ప్రజల ఆశీర్వాదం మాకున్నాయి. మా పరిపాలన చూసి ప్రజలు మూడు సార్లు మాకు అధికారం ఇచ్చారు. ఎన్ని కష్టాలు వచ్చినా రాజ్యాంగ పరిరక్షణకు ప్రజలు అండగా నిలిచారు. ఈ దేశాన్ని ఒకే కుటుంబం 55 ఏళ్లపాటు పాలించింది. ఆ కుటుంబం ఈ దేశానికి అనేక విధాలుగా నష్టం కలిగించింది. 1947 నుంచి 1952 వరకు ఎన్నికైన ప్రభుత్వం మనకు లేదు. ఆ సమయంలో ఆ కుటుంబం ఈ దేశానికి చేసిన నష్టం అంతా ఇంతా కాదు. రాజ్యాంగాన్ని ఖూనీ చేసేందుకు అనేక విధాలుగా ప్రయత్నించారు. రాజ్యాంగ మార్పుపై రాష్ట్రాల సీఎంలకు నెహ్రూ లేఖలు రాశారు. ఆయన తప్పు చేస్తున్నారని అప్పటి స్పీకర్ రాజేంద్ర ప్రసాద్ చెప్పారు. ఎంతోమంది పెద్దలు సలహాలు ఇచ్చినా నెహ్రూ వినలేదు. రాజ్యాంగ స్ఫూర్తిని దెబ్బతీసేందుకు అనేకసార్లు ప్రయత్నించారు" అని మోదీ వ్యాఖ్యానించారు. "ఆనాటి కాంగ్రెస్ నేతలు రాజ్యాంగానికి 75 సార్లు సవరణలు చేశారు. ఎమర్జెన్సీ విధించి ప్రజల హక్కులు హరించారు. వేలాది మందిని జైళ్లకు తరలించారు. కోర్టుల నోరు, పత్రికల గొంతు నొక్కేశారు. సుప్రీంకోర్టు న్యాయమూర్తుల పదోన్నతిని కూడా అడ్డుకున్నారు. ఓటు బ్యాంకు రాజకీయాల కోసం అనేక కుట్రలు పన్నారు. నెహ్రూ, ఇందిర, రాజీవ్ ముగ్గురూ రాజ్యాంగ స్ఫూర్తిని దెబ్బతీశారు. కీలక నిర్ణయాలు తీసుకునేది పార్టీ అధ్యక్షురాలు అని మాజీ ప్రధాని మన్మోహన్‌సింగ్ అన్నారు. ఇదే కాంగ్రెస్ పాలన తీరుకు నిదర్శనం" అని మోదీ విమర్శలు గుప్పించారు.

## మొదలైన ఇందిరమ్మ
# ఇళ్ల లబ్ధిదారుల సర్వే

(మొదటి తరువాయి)




సంబంధించి మార్గ దర్శకాలను జారీ చేశారు. రోజుకు కనీసం 20 దరఖాస్తులను సర్వే చేయాలన్నది ప్రధాన లక్ష్యం. ముఖ్యంగా ప్రతీ 500 దరఖాస్తులకు ఒక సర్వేయర్ ఉండనున్నారు. పట్టణాల్లో వార్డు అధికారి, బిల్ కలెక్టర్, జూనియర్ అసిస్టెంట్ ఉంటారు. అదే గ్రామాల్లో అయితే గ్రామ కార్యదర్శి, ఉపాధి హామీ సిబ్బంది వివరాలు సేకరించనున్నారు. ఒకరోజు ముందుగానే సర్వే గురించి గ్రామాలు, వార్డులకు సమాచారం ఇచ్చారు. దీనికి సంబంధించి పత్రాలను రెడీ చేయాలని ఇప్పటికే తెలిపారు. ఇక కలెక్టర్లు, హౌసింగ్ శాఖ పీడీలు దిగువస్థాయికి వెళ్లి యాప్‌లో వివరాల నమోదు తీరును గమనిస్తున్నారు. ఇళ్లు కేటాయింపులో తొలుత వికలాంగులకు, అనాథలు, ఒంటరి మహిళలు, వితంతువులు, ట్రాన్స్ జెండర్లు, సఫాయి కార్మికులు, ఆదివాసీలకు ప్రయార్టీ ఇవ్వనుంది ప్రభుత్వం. ఈ విషయాన్ని స్వయంగా సీఎం రేవంత్‌రెడ్డి ప్రకటించారు. ఇక దరఖాస్తుదారుడు ఉన్న సొంత ఇల్లు లేదా అద్దె ఇంటి ఫోటోలు తీసి అందులో యాప్‌లో అప్‌లోడ్ చేస్తున్నారు. దీనికితోడు వారికున్న స్థలాల వివరాలు సేకరిస్తున్నారు. ఇలా చేయడం వల్ల అసలైన లబ్ధిదారులకు న్యాయం జరుగుతుందని ప్రభుత్వం ఆలోచన. డబుల్ బెడ్రూమ్ ఇళ్లు ఇస్తున్నట్లు గత ప్రభుత్వం ప్రకటించింది. కేవలం కార్యకర్తలకు మాత్రమే వచ్చాయి. ఈసారి అలా కాకుండా అసలైన లబ్ధిదారులను న్యాయం జరిగేలా చేస్తోంది కాంగ్రెస్ సర్కార్. ఏడాదికి నాలుగున్నర లక్షల మంది ఇందిరమ్మ ఇళ్లు ఇవ్వాలన్నది ప్రభుత్వ లక్ష్యం. ఓవరాల్‌గా పరిశీలిస్తే రాబోయే నాలుగేళ్లలో 20 లక్షల మంది పేదలకు ఇందిరమ్మ ఇళ్లు ఇవ్వాలని ఆలోచన చేస్తోంది. ఎన్నికల సమయంలో పార్టీ ఇచ్చిన హామీ నెరవేరుతుందని అధికార పార్టీ భావిస్తోంది.

# నేటి నుంచి గ్రూపు-2 పరీక్షలు

(మొదటి తరువాయి)

ఏర్పాటు చేశారు. ఈ పరీక్షలను ఓఎంఆర్ పద్ధతిలో నిర్వహించనున్నారు. 783 పోస్టుల భర్తీకి 2022 డిసెంబర్ 29న నోటిఫికేషన్ విడుదలైంది. పలు కారణాల వల్ల గ్రూప్-2 పరీక్ష వాయిదా పడుతూ వచ్చింది. ఎట్టకేలకు ఈ నెల 15, 16 తేదీల్లో పరీక్షలను నిర్వహించేందుకు సర్వం సిద్ధం చేశారు. పరీక్షకు హాజరయ్యే వారు హాల్ టికెట్‌తో పాటు ఇటీవల దిగిన పాస్ పోర్టు సైజు ఫొటో, ప్రభుత్వంచే జారీ చేయబడ్డ ఏదైనా గుర్తింపు కార్డు తీసుకురావాలని అధికారులు సూచించారు. ఇక మహిళా అభ్యర్థులకు మంగళసూత్రం, గాజుల వరకే అనుమతించనున్నారు. ఇతర ఆభరణాలు ఉంటే అనుమతించమని స్పష్టం చేశారు. ప్రతి ఒక్కరూ చెప్పులే ధరించాలన్నారు. బెల్ట్‌లు, రిమోట్ కీస్‌కు అనుమతి లేదని తెలిపారు.

# సినిమా ఎప్పుడూ భావోద్వేగాల యుద్ధభూమే

(మొదటి తరువాయి)

వాళ్లేమైనా సరిహద్దుల్లో సైనికుల వలే యుద్ధాలు చేస్తున్నారా?" అని నిన్న ఢిల్లీలో మీడియాతో మాట్లాడుతూ సీఎం రేవంత్ రెడ్డి కీలక వ్యాఖ్యలు చేసిన విషయం తెలిసిందే. ఈ వ్యాఖ్యలపై తాజాగా బండి సంజయ్ స్పందించారు. సినిమా ఎప్పుడూ భావోద్వేగాల యుద్ధభూమేనని అన్నారు. దేశభక్తి, ఐక్యతను సినిమా ప్రేరేపిస్తుందని తెలిపారు. దేశభక్తి కేవలం సరిహద్దుల్లోనే కాదు, ప్రజల్లో స్ఫూర్తి నింపడంలో కూడా ఉంటుందని మంత్రి పేర్కొన్నారు. అనేక సినిమా పాటలు దేశాన్ని కదిలించాయని ఈ సందర్భంగా గుర్తు చేశారు. అల్లు అర్జున్‌ను కావాలనే అరెస్టు చేశారని, ఆయన విషయంలో పోలీసుల నిర్లక్ష్యం స్పష్టంగా కనిపిస్తోందని బండి సంజయ్ చెప్పుకొచ్చారు.


## కాంగ్రెస్ నిర్లక్ష్యం గురుకుల
# పాలిట శాపం

(మొదటి తరువాయి)

విమర్శించారు. కాంగ్రెస్ ప్రభుత్వ నిర్లక్ష్యం.. గురుకుల విద్యార్థులకు శాపంగా మారిందని మాజీ మంత్రి, బీఆర్ఎస్ ఎమ్మెల్యే హరీశ్‌రావు ధ్వజమెత్తారు. వికారాబాద్ జిల్లా తాండూరు గిరిజన ఆశ్రమ పాఠశాలలో ఫుడ్ పాయిజన్‌తో అనారోగ్యం పాలై నిమ్స్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న విద్యార్థిని లీలావతిని హరీశ్‌రావు పరామర్శించారు. ఈ సందర్భంగా హరీశ్‌రావు మీడియాతో మాట్లాడారు. వికారాబాద్ జిల్లా తాండూరు గిరిజన ఆశ్రమ పాఠశాలలో ఈ నెల 10న కిచిడీ తిని 15 మంది విద్యార్థినులు అస్వస్థతకు గురయ్యారని తెలిపారు. మంచి ఆసుపత్రికి పంపకుండా హాస్టల్‌లో ఉంచి వారికి చికిత్స అందించారని పేర్కొన్నారు. నాలుగు రోజులు గడించినా అయినా వారు పూర్తి ఆరోగ్యవంతులు కాలేదు. విద్యార్థిని లీలావతిని నిమ్స్‌కు తరలించి చికిత్స అందిస్తున్నారని తెలిపారు. తోటి విద్యార్థులతో ఆడుతూ, పాడుతూ బడిలో పాఠాలు నేర్చుకోవాల్సిన ఆ చిన్నారి.. మౌనంగా ఇలా నిమ్స్ ఆసుపత్రి బెడ్‌పై ఉండటం చూస్తే మనసు కలిచివేస్తున్నదని ఆవేదన వ్యక్తం చేశారు. ఆ విద్యార్థిని త్వరగా కోలుకోవాలని దేవుడిని ప్రార్థిస్తున్నానన్నారు. ప్రభుత్వ నిర్లక్ష్యం అభం, శుభం తెలియని గిరిజన బిడ్డకు శాపంగా మారింది. తల్లిదండ్రులకు తీరని శోకాన్ని మిగుల్చుతున్నది అని హరీశ్‌రావు ఆవేదన వ్యక్తం చేశారు. వాంకిడి గురుకుల విద్యార్థులకు చికిత్స అందించడంలో జరిగిన వైఫల్యం ఇక్కడ కనిపిస్తున్నది. మొన్న శైలజ మృతికి ప్రభుత్వం కారణం అయ్యింది. ప్రభుత్వ పాఠశాలలు, గురుకులాల్లో వరుస ఫుడ్ పాయిజన్లు జరిగి విద్యార్థులు ఆసుపత్రుల పాలవుతుంటే ప్రభుత్వం ఏం చేస్తున్నట్టు? రాష్ట్ర వ్యాప్తంగా కాదు, కనీసం సొంత జిల్లా ప్రభుత్వ పాఠశాలలు, గురుకులాలను సైతం పట్టించుకోని నిర్లక్ష్యపు ముఖ్యమంత్రి ఈ రేవంత్ రెడ్డి. గురుకులాల్లో ఫుడ్ పాయిజన్ అభం శుభం తెలియని విద్యార్థులకు శాపం అవుతున్నదని ప్రాణాలను బలిగొంటుందని రాష్ట్ర ప్రభుత్వానికి ఎన్ని సార్లు చెప్పినా అర్థం కావడం లేదు అని హరీశ్‌రావు పేర్కొన్నారు. విద్యా మంత్రి, ఎస్సీ, ఎస్టీ మంత్రి కూడా రేవంత్ రెడ్డి. ముఖ్యమంత్రి వద్ద ఉన్న శాఖల నిర్వహణలో వైఫల్యం. చూడడానికి వెళ్తే ప్రతిపక్ష నాయకులను అడ్డుకుంటారు. సబితా ఇంద్రా రెడ్డిని, సత్యవతి రాథోడ్‌ని అరెస్టు చేశారు. ఢిల్లీ పెద్దలను ప్రసన్నం చేసుకోవడంపై ఉన్న ధ్యాస, కనీసం జిల్లాలో ఉన్న పిల్లల భవిష్యత్తుపై లేదా? నిన్న నల్గొండ %-% కేతేపల్లి మండలం గురుకులంలో ఐదో తరగతి చదువుతున్న నీలం సాయి గణేష్ పాము కాటుకు గురయ్యాడు. ఆసుపత్రి పాలయ్యాడు. ఫుడ్ పాయిజన్ కేసులు, కుక్క కాట్లు, పాము కాట్లు, ఎలుక కాట్లు, కరెంటు షాక్‌లు నిత్య కృత్యం అవుతున్న ప్రభుత్వం ముద్దు నిద్ర వేడడం లేదు. ఇప్పటి వరకు 49 మంది విద్యార్థులు చనిపోతే ఉలుకు లేదు పలుకు లేదు అని హరీశ్‌రావు పేర్కొన్నారు.

# మార్చి 3నుంచే ఇంటర్ పరీక్షలు!!

(మొదటి తరువాయి)



మార్చిలో పరీక్షలు నిర్వహించాలని, ఆ నెలాఖరులోగా అన్ని పరీక్షలు పూర్తి చేయాలని ప్రభుత్వం భావిస్తోంది. దీనికి అనుగుణంగా మార్చి 3వ తేదీ నుంచే ఇంటర్ పరీక్షలు ప్రారంభిచనున్నట్లు సమాచారం. ఇంటర్ అన్ని గ్రూపులకు చెందిన పరీక్షలు నిర్వహించేందుకు దాదాపు 15 నుంచి 20 రోజుల సమయం పడుతుంది. నెలాఖరులోగా పరీక్షలు పూర్తిచేయాలంటే మార్చి 3న పరీక్షలు ప్రారంభించాల్సి ఉంటుందని అధికారులు చెప్పారు. ఇక, ప్రాక్టికల్ పరీక్షల నిర్వహణ ఫిబ్రవరిలో పూర్తిచేయనున్నట్లు అధికారులు తెలిపారు. ఇంటర్ పరీక్షల ఫీజు గడువు డిసెంబర్ 3 తో ముగియగా ఆలస్య రుసుముతో జనవరి 2 వరకు ఫీజు చెల్లించే అవకాశం ఇంటర్ బోర్డ్ కల్పించింది. రూ.2 వేల ఆలస్య రుసుముతో ఈ అవకాశం కల్పిస్తున్నట్లు తెలిపింది. తెలంగాణ వ్యాప్తంగా సుమారు 9 నుంచి 10 లక్షల మంది విద్యార్థులు ఇంటర్ పరీక్షలకు హాజరవుతారని ఇంటర్ బోర్డ్ అధికారులు తెలిపారు. దీనికి తగ్గట్లు రాష్ట్రంలో పరీక్షలకు ఏర్పాట్లు చేయనున్నట్లు వివరించారు.

# తెలంగాణ ఉద్యమానికి ఆయువుపట్టే కళాకారులు

**-ఆటపాటలతో దుమ్ము లేపుతున్న దరువు అంజన్న**



**కుత్బుల్లాపూర్ డిసెంబర్ 14 (తరంగాలు)**
తెలంగాణ ప్రత్యేక రాష్ట్రం కోసం ప్రజల కొరకు పాటుపడే కళాకారులు పగలు రాత్రి వెన్నెలిచ్చే సూర్యచంద్రులం అంటూ పాటల పల్లకిలో 32 గంటల దగాపడ్డ కళాకారుల డప్పుల మోత అనే స్లోగన్ తో సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో కొనసాగిన ఈ సభ కళాకారుల ఆటపాటలతో దద్దరిల్లింది.తెలంగాణ ఉద్యమ నిరుద్యోగ కళాకారులు నేరెళ్ల కిషోర్ ఆధ్వర్యంలో కొనసాగిన ఈ సభ కళాకారుల కన్నీళ్లను పంచుకుంది. తెలంగాణ రాష్ట్రం నలుమూలలనుండి 33 జిల్లాల కళాకారులు తమ గోడును ఆటపాటల ద్వారా వెల్లడీసుకున్నారు,20 ఏళ్ల తెలంగాణ కళాకారుల ఉద్యమం మట్టిలో పోసిన పన్నీర్ అయిందని, కవి గాయకులు,ఓయూ జేఏసీ నేత, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు దరువు అంజన్న మాట్లాడుతూ... తెలంగాణ రాష్ట్రంలో ఏ కళాకారుని తట్టిన దుఃఖం తన్నుకొని వస్తుందని ఆవేదన వ్యక్తం చేశారు. గత 20 ఏళ్లుగా ఎన్నో కష్టనష్టలకు ఓర్చి తిన్నా తినకున్నా పోరాటాన్ని ముందుండి నడిపించిన కళాకారులను కెసిఆర్ ప్రభుత్వ హయాంలో న్యాయం జరగక కష్టాల పాలయ్యారని,తెలంగాణ వస్తే తమ బతుకుల్లో వెలుగులు వస్తాయని పరితపించిన కళాకారుల ఆశలు అడియాశలు అయ్యాయని 2015లో నేరెళ్ల కిషోర్,దరువు అంజన్న, బీసీ రామలింగం, విష్ణు కిషోర్, వడ్డేపల్లి శ్రీనివాస్, బోనాల ప్రకాష్, జంగు ప్రహ్లాద్ వంటి కళాకారుల ఆధ్వర్యంలో ఎన్నో ఉద్యమాలు చేసినా టిఆర్ఎస్ ప్రభుత్వం అరెస్టు చేసి మాపై కేసులు పెట్టి ఉద్యమాన్ని అణచివేసిందని అప్పట్లో ప్రతిపక్షంలో ఉన్న ఇప్పటి సీఎం రేవంత్ రెడ్డి మాకు మద్దతు భరోసా ఇచ్చి కాపాడారని, కాబట్టి ఆయనకు కళాకారుల బాధలు తెలుసు కాబట్టి ఇప్పుడు వారికి ఉద్యోగాలు కల్పించి వారి బతుకుకు భరోసా కల్పించాలని ప్రభుత్వాన్ని కోరారు.తెలంగాణ సాంస్కృతి సారథిని తప్పుదారి పట్టించారని తెలంగాణ సంస్కృతిక సారథిలో తమ ఇష్టం వచ్చిన వారికి ఉద్యోగాలు ఇచ్చారని,నిరుద్యోగ కళాకారుల తిరుగుబాటుతో నోటిఫికేషన్ వేసి తిరిగి ఆ పాత కళాకారులకే ఉద్యోగాలు కట్టబెట్టారని దుయ్యబట్టారు. సారథిలో కొంతమంది కళాకారులు ఉద్యోగం చేయకుండానే జీతాన్ని తీసుకుంటున్నారని ప్రశ్నించారు. కొంతమంది సారథి కళాకారులు బయట ప్రోగ్రామ్స్ చేస్తూ..డిపిఆర్ఓ ప్రోగ్రాం చేస్తూ... ప్రజా కళాకారుల పొట్టగొడుతున్నారని, అటువంటి ఆర్టిస్టుల పేర్లను తమ దృష్టికి తీసుకురావాలని వారిపై కఠినమైన చర్యలు తీసుకునే దిశగా ప్రయత్నము చేస్తామని అన్నారు.సారథిలో ఉన్న 200 మంది డబ్బింగ్ అండ్ ఫేక్ ఆర్టిస్టులను వెంటనే తొలగించి ప్రజాక్షేత్రంలో ఉన్నటువంటి నిజమైన కళాకారులకు ఉద్యోగాలు కల్పించాలని ప్రభుత్వాన్ని కోరారు. కళాకారులందరూ ఏకదాటిపై నడవాలని,కళాకారులు అందరు కలిసి ఏకదాటిపై నడిచి ప్రభుత్వాన్ని ప్రశ్నించి ఉద్యమాన్ని ముందుకు నడపాలని ఆయన హితువు పలికారు.ఈ సందర్భంగా గత పది సంవత్సరాలుగా తన భుజంపై ఉద్యమాన్ని మోస్తున్న అనుమోజు వెంకన్నను అభినందించారు, మునుగోడు ఉప ఎన్నికల అప్పుడు టిఆర్ఎస్ వాళ్ళు 20 లక్షలు ఇస్తామని ఆశ చూపిన దాన్ని వెంకన్న తిప్పి కొట్టారని గుర్తుకు చేశారు.నిరుద్యోగుల ఉద్యమాన్ని ఉధృతం చేస్తామని త్వరలో తెలంగాణ ఉద్యమ నిరుద్యోగ కళాకారుల రాష్ట్ర కమిటీ కార్యచరణ చేపట్టి రాష్ట్రంలో పర్యటిస్తుందని అన్నారు.

## మృతురాలి కుటుంబానికి ఎస్ఆర్ఆర్ ఫౌండేషన్ చేయూత

**-బాధిత కుటుంబానికి బియ్యం,నూనె అందజేసిన మాజీ సర్పంచ్ బోనగిరి ఎల్లయ్య**



**రాయపర్తి,14డిసెంబర్,తరంగాలు:**
ఇటీవల మృతి చెందిన మృతురాలి కుటుంబానికి ఎస్ఆర్ఆర్ ఫౌండేషన్ అధినేత పరుపాటి శ్రీనివాస్ రెడ్డి చేయూతనందించారు.మండలంలోని కాట్రపల్లి గ్రామానికి చెందిన చెన్నబోయిన యాకయ్య తల్లిగారు శంకరమ్మ ఇటీవల అనారోగ్యంతో మరణించగా శనివారం కాట్రపల్లి తాజా మాజీ సర్పంచ్ బొనగిరి ఎల్లయ్య బాధిత కుటుంబ సభ్యులను పరామర్శించారు.ఈ సందర్భంగా ఎస్ఆర్ఆర్ గ్రూప్ అధినేత పరుపాటి శ్రీనివాస్ రెడ్డి సహకారంతో బాధిత కుటుంబ సభ్యులకు 50 కేజీల బియ్యం,15 కిలోల వంటనూనె అందజేశారు. అనంతరం బోనగిరి ఎల్లయ్య మాట్లాడుతూ పేదలకు,ఆపదలో ఉన్నవారికి సహాయం చేసి పరుపాటి శ్రీనివాస్ రెడ్డి మానవత్వం చాటుకుంటూ ప్రజల గుండెల్లో చెరగని ముద్ర వేసుకుంటున్నారని అన్నారు.అదేవిదంగా కాట్రపల్లి గ్రామంలో తాజా మాజీ సర్పంచ్ బోనగిరి ఎల్లయ్య కూడా పేదలకు ఎల్లప్పుడూ అండగా నిలుస్తూ పేదలకు సహాయం చేయడంలో ముందుంటూ,పేదల సంక్షేమమే తన క్షేమంగా భావిస్తూ పేదలకు సహాయం చేస్తున్న కాట్రపల్లి తాజా మాజీ సర్పంచ్ బోనగిరి ఎల్లయ్య, పరుపాటి శ్రీనివాస్ రెడ్డిలకు గ్రామస్థులు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.ఈ కార్యక్రమంలో చెన్నబోయిన యాకయ్య,కత్తి సోమన్న,గిరుక సురేష్,ఎండీ అన్వర్,అన్వేష్,రాంపల్లి రాజాలు, బిక్షపతి,తదితరులు పాల్గొన్నారు.

## నూతన వధూవరులను ఆశీర్వదించిన ఝాన్సీ రాజేందర్ రెడ్డి



**రాయపర్తి,14డిసెంబర్, తరంగాలు:**
రాయపర్తి మండలం,పేరుకవేడు గ్రామానికి చెందిన పత్రికేయులు బొమ్మేరా అలువేలు యాదగిరి దంపతుల కనిష్ఠ కుమార్తె తేజశ్రీ సిద్దార్థ ల వివాహం కృష్ణాపురం వద్ద గల వీఆర్ కన్వెన్షన్ హాల్లో జరిగింది.ఈ వివాహ మహోత్సవ వేడుకకు పాలకుర్తి నియోజకవర్గ ఇంచార్జ్ ఝాన్సీ రాజేందర్ రెడ్డి ముఖ్యఅతిథిగా హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించి,శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో ఝాన్సీ రేడ్డి వెంట బ్లాక్ అద్యక్షులు జాటోత్ హమ్య నాయక్,మండల పార్టీ అధ్యక్షులు ఈదులకంటి రవీందర్ రేడ్డి, మండల ముఖ్య నాయకులు,తదితరులు పాల్గొన్నారు.బి

## పటిష్టమైన విద్యా వ్యవస్థ తోనే మెరుగైన సమాజ నిర్మాణం

**-రాష్ట్ర ప్రత్యేక అధికారి రవికిరణ్**





**వరంగల్,14 డిసెంబర్,తరంగాలు:**
పటిష్టమైన విద్యా వ్యవస్థ తోనే మెరుగైన సమాజ నిర్మాణం సాధ్యమని,ఆ దిశగా రాష్ట్ర ప్రభుత్వం ముందుకెళుతున్నదని రాష్ట్ర ప్రత్యేక అధికారి రవికిరణ్ ఐఎఫ్ఎస్అన్నారు.శనివారం ఆయన వరంగల్ నగరంలోని రంగశాయిపేట తెలంగాణ మైనారిటీ బాలికల రెసిడెన్షియల్ పాఠశాలలో డైట్ చార్జీల పెంపు, కామన్ మెనూ కార్యక్రమాన్ని ప్రారంభించారు. అంతేకాక రాష్ట్ర ప్రభుత్వం పెంచిన 40 శాతం డైట్ చార్జీల చార్ట్ ను ఆవిష్కరించారు.ఈ సందర్భంగా ఆయన విద్యార్థులతో కలిసి భోజనం చేశారు.విద్యార్థులను ఉద్దేశించి రవికిరణ్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం పెంచిన డైట్ చార్జీలను అన్ని పాఠశాలల్లో అమలు చేయాలని,నూతన మెనూను ప్రతి పాఠశాలలో పాటించాలని అన్నారు. గతంలో ఇంత పెద్ద మొత్తంలో డైట్ చార్జీలను ఎప్పుడు పెంచలేదని,రాష్ట్ర ప్రభుత్వం డైట్ చార్జీలకు అత్యంత ప్రాధాన్యత ఇచ్చి 40శాతం డైట్ చార్జీలు పెంచడం జరిగిందని చెప్పారు. ప్రభుత్వం పెంచిన డైట్ చార్జీలను తు.చా తప్పకుండా అన్ని పాఠశాలల్లో అమలు చేయాలని అన్నారు. అదేవిధంగా ప్రభుత్వం నిర్దేశించిన ప్రకారం మెనూ నూటికి నూరు శాతం పాటించాలని, ఏమైనా ఇబ్బందులు ఉన్నట్లయితే తక్షణమే జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకురావాలని అన్నారు. ప్రతి పాఠశాల వద్ద డైట్ చార్జిల వివరాలు,అలాగే ప్రతిరోజు విద్యార్థులకు అందించే భోజనం మెనూ వివరాలను అందరికీ కనిపించే విధంగా తప్పనిసరిగా ప్రదర్శించాలని చెప్పారు. పాఠశాలల ప్రిన్సిపాల్స్, ఉపాధ్యాయులు పిల్లల ఆరోగ్యం పై ప్రత్యేక దృష్టి కేంద్రీకరించాలని, ముఖ్యంగా ప్రతి విద్యార్థి ఆరోగ్య ప్రొఫైల్స్ పై కూడా దృష్టి పెట్టాలని,ఎవరికైనా ప్రత్యేక ఆరోగ్య సమస్యలు ఉన్నట్లయితే వైద్యుల దృష్టికి ,ఉన్నతాధికారుల దృష్టికి తీసుకురావాలని చెప్పారు.పాఠశాలలో ఫుడ్ సేఫ్టీ కమిటీ నిరంతరం భోజనాన్ని తనిఖీ చేయాలని,ఏ ఒక్కరు కలుషిత ఆహారం కారణంగా ఇబ్బంది పడకుండా చూసుకోవాలని చెప్పారు.ఈ కార్యక్రమంలో మండల ప్రత్యేక అధికారి సీతారాం, పాఠశాల ప్రిన్సిపల్ నిలిమా, పాఠశాల ఉపాధ్యాయులు, తదితరులు పాల్గొన్నారు.

## ఎస్బీఐ ఏటీఎం చోరీ - 30 లక్షల దోపిడీ, పోలీసుల ముమ్మర దర్యాప్తు






**మిర్యాలగూడ ఆర్సీ,14 డిసెంబర్,తరంగాలు:**
దామరచర్ల మండల కేంద్రంలో ఎస్బీఐ బ్యాంకు ఏటీఎం దోచుకున్న ఘటన కలకలం రేపుతోంది. దుండగులు గ్యాస్ కట్టర్లను ఉపయోగించి ఏటీఎంను పగులగొట్టి రూ.30 లక్షల వరకు నగదు చోరీ చేశారు. సీసీ కెమెరాలను ధ్వంసం చేయడానికి పెప్పర్ స్ప్రే ఉపయోగించినట్టు గుర్తించారు.ఈ సంఘటనపై నల్గొండ ఎస్పీ శరత్ చంద్ర పవర్ వెంటనే స్పందించి ఘటన స్థలానికి చేరుకున్నారు. క్లూస్ టీం, డాగ్ స్క్వాడ్ సహాయంతో ఆధారాలు సేకరించడంతో పాటు, సంఘటన ప్రణాళికను బయటకు తీయడానికి ప్రయత్నిస్తున్నారు.దోపిడీకి మూడుగురు దుండగులు ముసుగులు ధరించి వ్యాన్‌లో వచ్చారని పోలీసులు నిర్ధారించారు. దామరచర్లలో ఇటీవలి కాలంలో వరుసగా జరుగుతున్న దోపిడీ సంఘటనలపై పోలీసులు కట్టుదిట్టమైన చర్యలు చేపడుతున్నారు.

## అయ్యప్ప దీక్ష అంటేనే సేవా తత్పర, భక్తీ మార్గం



**-గురు స్వామి శ్రీరామోజు వెంకటేశ్వర్లు**



**పరకాల డిసెంబర్ 14 తరంగాలు**
అయ్యప్ప దీక్ష అంటేనే సేవా తత్పర, భక్తీ మార్గ సనాతన ధర్మం తో పాటు మానవీయ నైతిక విలువలను పెంపొందించే మార్గ మని అయ్యప్ప స్వామి దీక్షలో అన్నదానము గురు సేవ ప్రధానంగా తీసుకుంటారని శ్రీరామోజు వెంకటేశ్వర్లు గురుస్వామి అన్నారు. జె పి ఎన్ రోడ్ లోని విశ్వ ఖర్మ వీధి లోని విశ్వ ఖర్మ భవనం లో శనివారం గురు స్వామిగా బాధ్యతలు స్వీకరిస్తున్న సందర్భంగా ఆయన మాట్లాడుతూ అన్నదాన ప్రభువే శరణమయ్యప్ప అంటూ శ్రీ ధర్మశాస్త్ర అయ్యప్ప అన్నదాన సేవా సమితి ఆధ్వర్యంలో గత ఐదు సంవత్సరములు గా మాలాదారులకు అన్నదానము నిర్వహిస్తున్నామని అయ్యప్ప దీక్ష అంటేనే సేవా తత్పర, భక్తీ మార్గ సనాతన ధర్మం తో పాటు మానవీయ నైతిక విలువలను పెంపొందించేటువంటి మార్గమని అయ్యప్ప స్వామి దీక్షలో అన్నదానము గురు సేవను ప్రధానంగా తీసుకుంటారని గత ఐదు సంవత్సరములుగా భక్తుల సౌకర్యార్థం విశ్వకర్మ వసతి భవనము వరంగల్ నందు అన్నదాన కార్యక్రమం నిర్వహిస్తున్నామని ప్రతి రోజు 250 నుండి 350 వరకు అయ్యప్ప స్వామి దీక్షాపరులకు భోజనం ఏర్పాటు చేయడం జరుగుతుందని అన్నారు. కార్యక్రమం లో ఎందరో దాతలు ముందుకు వచ్చి వారి వారి సేవలను చేసుకుంటున్నారని అన్నారు.ఈ కార్యక్రమంలో శ్రీమాతా అనుగ్రహ శక్తి పీఠాధిపతులు బ్రహ్మశ్రీ వంగల శ్రీనివాసచార్యులు, పవన్ అయ్యగారు, శ్రీరామోజు సాయి, మణికంఠ సాయి, కృష్ణ అయ్యగారు, శ్రీపాద బ్రహ్మం, కోకా చలపతి, బైరి శ్యామ్, నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

తరంగాలు
Tharangalu Daily News Paper

# బడుగు బలహీన వర్గాల సంక్షేమం కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వ లక్ష్యం

**కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు జాటోతు శ్రీనివాస్ నాయక్**



**పర్వతగిరి,14డిసెంబర్,తరంగాలు:** పేద, బడుగు బలహీన వర్గాల సంక్షేమమే కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వ లక్ష్యం అని కాంగ్రెస్ పార్టీ పర్వతగిరి మండల అధ్యక్షులు జాటోతు శ్రీనివాస్ నాయక్ అన్నారు. శనివారం మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కుల పంపిణీ కార్యక్రమంలో భాగంగా లబ్ధిదారులకు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు జాటోతు శ్రీనివాస్ నాయక్ సీఎం సహాయ నిధి చెక్కులను పంపిణీ చేశారు. మండలంలోని ఏనుగల్లు గ్రామానికి చెందిన జక్కుల రాజమ్మకు 60 వేల రూపాయల విలువైన ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కును బాధితులకు అందజేశారు.ఈ సందర్భంగా శ్రీనివాస్ నాయక్ మాట్లాడుతూ ప్రజా ప్రభుత్వం బడుగు బలహీన వర్గాలకు అండగా నిలిచే ప్రభుత్వం అని అన్నారు. వర్ధన్నపేట శాసనసభ్యులు కేఆర్ నాగరాజు సారాధ్యంలో ఆరోగ్యశ్రీ,ముఖ్యమంత్రి సహాయ నిధి,కళ్యాణ లక్ష్మి,షాదీ ముబారక్ వంటి కార్యక్రమాల్లో నాగరాజు బాధితుల కోసం ఎంతో కృషి చేస్తున్నారని అన్నారు.గత ప్రభుత్వం ఆరోగ్యశ్రీ ని పట్టించుకోలేదని,ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా కూడా బాధితులకు సహాయం అందించలేదన్నారు.ఈ ప్రజా ప్రభుత్వంలో ఆరోగ్యశ్రీని పేదలకు 10 లక్షల వరకు వైద్యం అందే విధంగా ప్రజా ప్రభుత్వం పని చేస్తుందని అన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అహర్నిశలు బడుగు బలహీన వర్గాల కోసం పనిచేస్తున్నారని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఏనుగల్లు గ్రామ సీనియర్ నాయకులు కృష్ణ,మండల ఎస్సీ సెల్ నాయకులు జిల్లా కనకయ్య,కొమ్ము రమేష్, మందడపు భూషయ్య,గడ్డం రాజు,జక్కుల నితీష్, కాంగ్రెస్ పార్టీ నాయకులు,తదితరులు పాల్గొన్నారు.

## ఎరువుల దుకాణాలపై ఆకస్మిక తనిఖీలు..

**–నాణ్యత లోపిస్తే కఠిన చర్యలు**



**మిర్యాలగూడ ఆర్సీ, డిసెంబర్ 14 (తరంగాలు):** మిర్యాలగూడ మండలంలోని ఎరువుల దుకాణాలను ఈ రోజు ఆకస్మికంగా తనిఖీ చేయడం జరిగింది. ఇందులో భాగంగా మిర్యాలగూడ పట్టణంలో ఉన్న శ్రీ మల్లికార్జున ఆగ్రో కెమికల్స్, నల్లగొండ ఆగ్రోస్ లిమిటెడ్, మిర్యాలగూడ రైతు మిత్ర ఫర్టిలైజర్స్, పెస్టిసిడ్స్ & సీడ్స్ షాపులలో అధికారులు తనిఖీలు నిర్వహించారు. దుకాణాలలో ఉన్న ఎరువుల నమూనాలను పరీక్ష నిమిత్తం ల్యాబ్ కు పంపించారు.ఈ సందర్భంగా నల్లగొండ జిల్లా వ్యవసాయ అధికారి శ్రవణ్ మాట్లాడుతూ, ఎరువుల దుకాణదారులు నాణ్యమైన ఎరువులను మాత్రమే విక్రయించాలి. ఎవరైనా ఎమ్మార్పీ ధరకు మించిన ధరకు విక్రయిస్తే, వారి మీద శాఖాపరమైన కఠిన చర్యలు తీసుకుంటాము అని హెచ్చరించారు.ఈ తనిఖీల కార్యక్రమంలో మునుగోడు సహాయ వ్యవసాయ అధికారి వేణుగోపాల్, ఎడీఏ, కేతేపల్లి మండల వ్యవసాయ అధికారి పురుషోత్తం, మిర్యాలగూడ మండల వ్యవసాయ అధికారి డి. సైదా, ఏఈఓ షఫీ పాల్గొన్నారు.తనిఖీల ద్వారా నాణ్యమైన ఎరువుల అందుబాటుకు కృషి చేస్తున్న వ్యవసాయ శాఖ అధికారులు

## రోడ్డు ప్రమాదంలో మిర్యాలగూడ వాసి మృతి



**మిర్యాలగూడ ఆర్సీ, డిసెంబర్ 14 (తరంగాలు):** రంగారెడ్డి జిల్లా ఆదిభట్ల పోలీస్ స్టేషన్ పరిధిలో ఘోర రోడ్డు ప్రమాదం చోటుచేసుకుంది. గ్రీన్‌ఫీల్డ్ హైవేపై టిప్పర్ లారీ బైకును ఢీ కొట్టింది. ఈ ప్రమాదంలో బైకర్ శీలం కిరణ్ అక్కడికక్కడే మృతిచెందాడు. అతను మిర్యాలగూడకు చెందినవాడు,ఫ్యాబ్ సిటీలో ఉద్యోగం చేస్తున్నట్లు తెలిసింది. పోలీసులు ఘటనాస్థలానికి చేరుకుని మృతదేహాన్ని స్థానిక ఆసుపత్రికి తరలించారు.కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.

# గూడు లేని ప్రతి పేద కుటుంబానికి ఇందిరమ్మ ఇల్లు





**–ఇందిరమ్మ నమూనా ఇల్లుకు భూమి పూజలో ఎమ్మెల్యే నాగరాజు,కలెక్టర్ సత్య శారద**

**హనుమకొండ,14డిసెంబర్,తరంగాలు:** కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వంలో గూడు లేని ప్రతి నిరుపేద కుటుంబానికి ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేయడం జరుగుతుందని వర్దన్నపేట ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు అన్నారు.శనివారం గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని 66వ డివిజన్ హాసన్ పర్తి ఎంపీడీవో కార్యాలయ ఆవరణలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఇందిరమ్మ ఇళ్ళ పంపిణీలో భాగంగా ఇంటి స్థలం ఉండి ఇల్లు కట్టుకోలేని నిరుపేదల కోసం నిర్మించే ఇందిరమ్మ నమూనా ఇల్లుకు ఎమ్మెల్యే నాగరాజు, హనుమకొండ జిల్లా ఇంచార్జ్,వరంగల్ జిల్లా కలెక్టర్ సత్య శారద తో కలిసి భూమి పూజ చేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే నాగరాజు మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం గత ఎన్నికలలో భాగంగా నిరుపేదల పక్క ఇల్లు,ఇంటి స్థలం ఉన్న వారికి ఇల్లు కట్టిస్తామని ఇచ్చిన మాట ప్రకారం ఇందిరమ్మ కమిటీలు ఏర్పాటు చేసి అర్హులైన లబ్ధిదారులను ఎంపిక చేసి దశలవారీగా మొదట ఇంటి స్థలం ఉన్న వాళ్ళందరికీ ఇందిరమ్మ ఇల్లు



నిర్మాణం చేపట్టి, బీసీల అందరికీ 5 లక్షలు,ఎస్సీ,ఎస్టీ లబ్ధిదారులకు 6 లక్షల రూపాయలు ఇస్తుందన్నారు. ఇచ్చిన మాట నిలబెట్టుకుంటూ దేశంలో ఏ రాష్ట్రంలో లేని విధంగా తెలంగాణలో రైతుల కోసం ఏకకాలంలో రైతులకు రుణమాఫీ చేసిన గొప్ప ప్రభుత్వం మన తెలంగాణ కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం అన్నారు. మహిళల ఆర్థిక అభివృద్ధి కోసం 500 కే గ్యాస్ సిలిండర్, వడ్డీ లేని రుణాల మంజూరు వంటి అనేక సంక్షేమ పథకాలను తీసుకువచ్చి మహిళలను కోటీశ్వరులుగా చూడాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గొప్ప ఆశయంతో ముందుకు వెళ్తున్నారన్నారు.ఎవరు అధైర్య పడొద్దని,ప్రతిపక్షాల మాటలు నమ్మి అపోహలకు పోకుండా, ఎవరికి ఒక్క రూపాయి కూడ ఇవ్వదని సూచించారు. ఎవరైనా డబ్బులు అడిగినట్లయితే తన డయల్ యువర్ ఎమ్మెల్యే నెంబర్ 8096107107 కి ఫోన్ చేసి ఫిర్యాదు చేయవచ్చన్నారు. దశలవారీకా ఒకరి తరువాత ఒకరికి నిరుపేదలందరికీ ఇల్లు కేటాయింపుకు తాను కృషి చేస్తానని హామీ ఇచ్చారు.

**కళ్యాణలక్ష్మి,షాదీ ముబారక్ చెక్కులు పంపిణీ**

హాసన్ పర్తి మండల పరిధిలోని 15మంది కళ్యాణ లక్ష్మి,షాదిముభారక్ లబ్ధిదారులకు సుమారు 15 లక్షల 1740 రూపాయల విలువ గల చెక్కులను హనుమకొండ జిల్లా ఇంచార్జ్ కలెక్టర్ సత్య శారదాతో కలిసి వర్ధన్నపేట ఎమ్మెల్యే,విశ్రాంత ఐపీఎస్ అధికారి కేఆర్ నాగరాజు పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో ప్రజా ప్రతినిధులు,మాజీ ప్రజా ప్రతినిధులు కాంగ్రెస్ పార్టీ నాయకులు,కార్యకర్తలు, తహసీల్దార్, ఎంపీడీవో, అధికారులు,లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు.

# దశల వారిగా అన్ని డివిజన్లలో సైడ్ డ్రైన్,సీసీ రోడ్ల పనులను పూర్తి చేస్తాం

**–వర్దన్నపేట ఎమ్మెల్యే నాగరాజు**



**హనుమకొండ,14డిసెంబర్,తరంగాలు:** దశల వారిగా అన్ని డివిజన్లలో సైడ్ డ్రైన్,సీసీ రోడ్ల పనులను పూర్తి చేసి విలీన గ్రామాలను అభివృద్ధి చేస్తానని వర్దన్నపేట ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు అన్నారు. శనివారం గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని 65 వ డివిజన్ పరిధిలోని దేవన్నపేట గ్రామంలో సుమారు మూడు కోట్ల రూపాయల నిధులతో,66 డివిజన్ పరిధిలోని హసన్ పర్తి ఎస్సీ కాలనీలో సుమారు రెండు కోట్ల 90 లక్షల రూపాయల స్మార్ట్ సిటీ నిధులతో అంతర్గత రహదారులు,సైడ్ డ్రైనేజి,పలు అభివృద్ధి పనులకు నగర మేయర్ గుండు సుధారాణితో కలిసి వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు శంకుస్థాపన చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం,ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వరంగల్ నగరాన్ని రాష్ట్ర రెండో రాజధానిగా తీర్చిదిద్దే విధంగా కృషి చేస్తున్నారని,గతంలో ఎన్నడూ లేని విధంగా కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వంలో అభివృద్ధి,సంక్షేమం జోడేడ్ల మాదిరి సాగుతున్నాయన్నారు.ఇల్లు లేని ప్రతి నిరుపేద కుటుంబానికి ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేసి ఇంటి నిర్మాణానికి ప్రభుత్వం ఐదు లక్షలు ఆర్థిక సహాయాన్ని అందజేయనున్నట్లు తెలిపారు. అదేవిదంగా ఎస్సీ,ఎస్టీ లకు ఇంటి నిర్మాణం కొరకు ఆరు లక్షల రూపాయలు ఇవ్వనున్నట్లు పేర్కొన్నారు. ఎన్నికల ముందు ఇచ్చిన ప్రతి హామీని ముఖ్యమంత్రి




రేవంత్ రెడ్డి నెరవేర్చే దిశగా అడుగులు వేస్తున్నారని అన్నారు. కాంగ్రెస్ అంటేనే నమ్మకమని ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చడంలో కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వానికి ప్రజలు సహకరించాలని కోరారు. ఇప్పటికే ఆరు గ్యారంటీలను ఒక్కొక్కటిగా అమలు చేస్తూ ప్రజల్లో ఆదరణ పొందుతున్న కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వంపై ప్రతిపక్ష బిఆర్ఎస్, బీజేపీలు అబద్దపు ప్రచారాలు చేస్తూ ప్రజలను తప్పుదోవ పట్టించే కుట్రలు చేస్తున్నారని అన్నారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు,అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# బీసీ సంక్షేమ శాఖ అధికారిణి అనసూయను సస్పెండ్ చేయాలి

**లింగంగౌడ్**

**మిర్యాలగూడ ఆర్సీ, డిసెంబర్ 14,(తరంగాలు):** బీసీ సంక్షేమ శాఖ జిల్లా అధికారి అనసూయ పై చర్య తీసుకోవాలని బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి జాజుల లింగంగౌడ్ డిమాండ్ చేశారు. బీసీ బాలికల వసతి గృహంలో పారామెడికల్ మొదటి సంవత్సరం చదువుతున్నటువంటి సంధ్య ను హాస్టల్ నీ



సందర్శించడానికి వచ్చినటువంటి అధికారి నీకు క్రమశిక్షణ లేదు నాకు నమస్కారం పెట్టవ నేను ఒక జిల్లా అధికారిని అంటూ విద్యార్థిని జుట్టు పట్టుకొని ముఖంపై విచక్షణా రహితంగా విద్యార్థులపై దాడి చేసింది అందరు విద్యార్థుల భయాందోళనకు గురవుతున్నారు. విద్యార్థి వైద్యం కోసం ప్రభుత్వ హాస్పిటల్ కు తరలి వెళ్ళింది జిల్లా కలెక్టర్ తక్షణమే స్పందించి అధికారిపై విచారణ చేసి తక్షణమే సస్పెండ్ చేయాలి

తరంగాలు Tharangalu Daily News Paper RNI. TELTEL/2022/83463

# ప్రజా ఆరోగ్యానికే తొలి ప్రాధాన్యత





-వైద్యులు అందుబాటులో ఉండి మెరుగైన వైద్య సేవలు అందించాలి

-నూతన గాంధీ హాస్పిటల్ ను ప్రారంభించిన

-పాలకుర్తి నియోజకవర్గ ఇంచార్జ్ ఝాన్సీ రాజేందర్ రెడ్డి

**తొర్రుర్, 14డిసెంబర్, తరంగాలు:** ప్రజల ఆరోగ్యానికే ప్రజా ప్రభుత్వం మొదటి ప్రాధాన్యతనిస్తుందని పాలకుర్తి నియోజకవర్గ ఇంచార్జ్ ఝాన్సీ రాజేందర్ రెడ్డి అన్నారు.శనివారం తొర్రూర్ పట్టణంలోని పేదల ఆరోగ్యానికి ప్రాధాన్యతనిస్తూ ఏర్పాటుచేసిన నూతన గాంధీ హాస్పిటల్ ప్రారంభోత్సవ కార్యక్రమంలో పాలకుర్తి నియోజకవర్గ ఇంచార్జ్ ఝాన్సీ రాజేందర్ రెడ్డి ముఖ్య అతిగా పాల్గొని ప్రారంభించారు.ఈ సందర్భంగా ఝాన్సీ రెడ్డి మాట్లాడుతూ ప్రభుత్వం ఏర్పడిన స్వల్ప కాలంలోనే ప్రజల ఆరోగ్య దృష్ట్యా ఆరోగ్యశ్రీ సేవలను 10 లక్షలకు పెంచినట్టు తెలిపారు.తొర్రూర్ పరిసరాల ప్రాంతాల ప్రజలు సుధీర ప్రాంతాలకు వెళ్లకుండా పట్టణంలో కోవిడ్ లాంటి విపత్తుల పరిస్థితులలో వైద్యుల పాత్ర చాలా గొప్పదన్నారు. ఎల్లప్పుడూ ప్రజలకు అందుబాటులో ఉండీ మెరుగైన వైద్య సేవలు అందించాలని హాస్పిటల్ నిర్వాహకులకు సూచించారు.ఝాన్సీ రెడ్డి వెంట స్థానిక నాయకులు, హాస్పిటల్ నిర్వాహకులు,ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## సన్నదొడ్డు రకం ధాన్యానికి బోనస్ చెల్లించాలి



**కేసముద్రం, డిసెంబర్ 14, (తరంగాలు)** కొనుగోలు కేంద్రాల్లో సన్న, దొడ్డు రకం దాన్యం అమ్ముతున్న రైతులకు బోనస్ వెంటనే చెల్లించాలని అఖిలభారత ప్రగతిశీల రైతు సంఘం ఏఐకేఎస్ మహబూబాబాద్ జిల్లా ప్రధాన కార్యదర్శి పైండ్ల యాకయ్య అన్నారు. మండలంలోని ఉప్పరపల్లి కొనుగోలు కేంద్రం వద్ద ప్రతినిధి బృందంతో నేడు పరిశీలన చేయడం జరిగింది.అనంతరం ఆయన మాట్లాడుతూ ధాన్యం మీద ప్రతి రైతుకు వెంటనే బోనస్ చెల్లించాలని, సుమారు గా 70 శాతం మంది రైతులకు బోనస్ ఎందుకు వెంటనే ఇవ్వటం లేదని ఆయన ప్రశ్నించారు. తేమ పేరుతో రైతులను కొనుగోలు కేంద్రాల వద్ద వారాల కొద్ధి నిరీక్షణ చేసేటట్టుగా చేయటంసరి కాదని ఆయన అన్నారు. కొనుగోలు కేంద్రాల వద్ద రైతులకు ఇబ్బందులు కలగకుండా శాశ్విత ప్రాతిపదికన నీడ, మంచినీరు సౌకర్యం కల్పించాలని ఆయన కోరారు. తూకాలు వెనువెంటనే చేస్తూ ధాన్యాన్ని తరలించాలని ట్రాన్స్పోర్ట్ ఖర్చులు రైతులకు వెంటనే ఇవ్వాలని ఆయన డిమాండ్ చేశారు. అఖిలభారత ప్రగతిశీల వ్యవసాయ కార్మిక సంఘంఏఐకేఎస్ జిల్లా సహాయ కార్యదర్శి ఆవుల కట్టయ్య రైతాంగం సమస్యలు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు పట్టించుకోవడంలేదని విమర్శించారు. ఈ సర్వేలో తమ దృష్టికి వచ్చిన సమస్యలను సంబంధిత శాఖల అధికారులతో మాట్లాడతామని ఆయన తెలిపారు.ఇంకా ఈ కార్యక్రమంలో ఉప్పలయ్య, చంద్రయ్య,వీరన్న,హాతిరామ్, రాజు,హరి,మోహన్,వెంకన్న, తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## రెండవ విడుతలో 96 మంది ఐ పేషెంట్స్ రేకుర్తి కంటి ఆసుపత్రి కి తరలింపు



**చెన్నూర్, డిసెంబర్ 14. (తరంగాలు)** డాక్టర్ భాస్కర్ మాదేకర్ ఉదార నేత్ర వైద్యశాల రేకుర్తి, కరీంనగర్ వారి సౌజన్యంతో వైస్ చైర్మన్ లయన్ చిదురా సురేష్ గారి సహకారంతో చెన్నూరు లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో తేది. 10.12.2024 మంగళవారం నాడు ఉచిత నేత్ర వైద్య చికిత్స శిభిరం సాయిరాం ఫంక్షన్ హాల్ లో నిర్వహించిన విషయం తెలిసిందే.మొదటి విడుతలో 37 మంది రేకుర్తిలో కంటి ఆపరేషన్ విజయవంతంగా ముగించుకొని చెన్నూరుకు తిరిగి వచ్చిన విషయం తెలిసిందే. ఈ రోజు శనివారం రెండవ విడుతలో 96 మందిని మూడు బస్సుల ద్వారా రేకుర్తి కంటి ఆసుపత్రికి పంపినట్లు చెన్నూరు లయన్స్ క్లబ్ అధ్యక్షులు లయన్ జాడి తిరుపతి తెలిపారు. రేకుర్తి ఆసుపత్రి లో ఆదివారం నాడు కంటి ఆపరేషన్ లు అనంతరం సోమవారం నాడు చెన్నూరు కి తిరిగి వస్తారు. ఈ మెగా సేవా కార్యక్రమంలో సహకరించిన రేకుర్తి ఆసుపత్రి యాజమాన్యమునకు, డాక్టర్లకు, సిబ్బందికి, మా లయన్ సభ్యులకు, వాలంటీర్లకు, ప్రతీ ఒక్కరికీ పేరు పేరున హృదయ పూర్వక ధన్యవాదములు తెలియజేస్తున్నాను. అని వారు అన్నారు. ఈ కార్యక్రమంలో లయన్ మొదటి ఉపాధ్యక్షులు లయన్ రత్న భాస్కర్ రెడ్డి, కార్యదర్శి లయన్ గర్రెపల్లి వెంకట నర్సయ్య, కోశాధికారి లయన్ నిమ్మల సాగర్, డిస్ట్రిక్ట్ ఛైర్పర్సన్ ఫర్ ఐ క్యాంప్స్ లయన్ మోదుంపురం వెంకటేశ్వర్, సభ్యులు లయన్ రాపర్తి శ్యామ్ సుందర్, లయన్ సిరంగి సంపత్ కుమార్, లయన్ సౌడం శ్రీనివాస్, లయన్ సల్లూరి శంకర్, లయన్ నూక వరప్రసాద్, లయన్ సద్దనపు గోవర్ధన్, లయన్ గుండ విష్ణు వర్ధన్, లయన్ పడమటింటి రాజేశ్వర్, తదితరులు పాల్గొన్నారు.

## వసతి గృహా విద్యార్థుల డైట్ అండ్ కాస్మోటిక్ చార్జీల పెంపు హర్షణీయం

-ఎస్సీ బాలికల హాస్టల్ ను సందర్శించిన మున్సిపల్ కమీషనర్,చైర్ పర్సన్






**వర్దన్నపేట,14డిసెంబర్, తరంగాలు:** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రభుత్వ గురుకులాలు,సంక్షేమ వసతి గృహాల విద్యార్థులకు డైట్ అండ్ కాస్మోటిక్ చార్జీలు పెంచడం హర్షణీయం అని వర్దన్నపేట మున్సిపల్ కమిషనర్ సుదీర్ కుమార్, చైర్ పర్సన్ అంగోతు అరుణ అన్నారు.ప్రభుత్వ హాస్టల్ విద్యార్థులకు రాష్ట్ర ప్రభుత్వం కామన్ డైట్ మెనూ ప్రకారం 40 శాతం చార్జీలు పెంచినందుకు శనివారం నుండి అమలు చేస్తున్న సందర్భంగా వర్దన్నపేట పట్టణంలోని ఎస్సీ బాలికల వసతి గృహాన్ని మున్సిపల్ కమిషనర్ సుదీర్ కుమార్,చైర్ పర్సన్ అంగోతు అరుణ సందర్శించారు.ఈ సందర్భంగా హాస్టల్ లోని వంటగది,స్టోర్ రూమ్ లను తనిఖీ చేసి పిల్లలతో కలిసి భోజనం భోజనం చేశారు.ఈ కార్యక్రమంలో డిప్యూటీ తహసీల్దార్ వినాయేందర్ రెడ్డి, హాస్టల్ సిబ్బంది,తదితరులు పాల్గొన్నారు.

## టీజీ క్యాబ్ ఉద్యోగుల ప్రమోషన్లు

# పారదర్శకంగా అమలు చేశాం







-జిల్లా సహకార కేంద్ర బ్యాంకుల అభివృద్ధికి కలిసికట్టుగా పని చేద్దాం

-టెస్కాబ్ ఉద్యోగుల యూనియన్ మహాజన సభలో చైర్మన్ మార్నేని

**హైదరాబాద్,14డిసెంబర్,తరంగాలు:** తెలంగాణ కో ఆపరేటివ్ సెంట్రల్ బ్యాంకు ఉద్యోగుల ప్రమోషన్లు పూర్తిగా నిష్పాక్షికంగా,పారదర్శకంగా అమలు చేసి చూపించామని,ఏజీఎం నుండి డీజీఎం,జీఎం క్యాడర్ ప్రమోషన్లు తొందరగా నిర్వహించామని తెలంగాణ రాష్ట్ర కో ఆపరేటివ్ అపెక్స్ బ్యాంక్ చైర్మన్ మార్నేని రవిందర్ అన్నారు.శనివారం హైదరాబాద్ లో జరిగిన తెలంగాణ కో ఆపరేటివ్ సెంట్రల్ బ్యాంకు ఎంప్లాయిస్ యూనియన్ అసోసియేషన్ 4 వ మహాజన సభలో ముఖ్య అతిథిగా తెలంగాణ రాష్ట్ర కో ఆపరేటివ్ అపెక్స్ బ్యాంకు చైర్మన్ మార్నేని రవిందర్ రావు పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎంప్లాయిస్ యూనియన్ మహాసభకు తనను ముఖ్య అతిథిగా ఆహ్వానించడం ఆనందంగా ఉందన్నారు.టీజీ క్యాబ్,డిసిసిబి,పాక్స్ ఉద్యోగస్తుల సేవలు తమకు ఎంతో సంతృప్తిని కల్గిస్తున్నాయని తెలిపారు.బ్యాంక్ ఉద్యోగస్తుల సమస్యలు నేరుగా తన దృష్టికి తీసుకురావొచ్చని,పాలక వర్గంతో కలిసి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానన్నారు. జిల్లాల్లో బ్యాంకుల అభివృద్ధికి మనం అందరం కలిసి కట్టుగా కృషి చేద్దామని పిలుపునిచ్చారు. 2023 -24 ఆర్థిక సంవత్సరానికి ఆడిట్ పూర్తి అయిన ఒక నెలలోపే టీజీ క్యాబ్ ఉద్యోగస్తులకు బోనస్ ఇవ్వడం జరిగిందని,టీజీ క్యాబ్ చరిత్రలో బోనస్ ఇవ్వడం ఇదే తొలిసారి అని అన్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేసిన పంట ఋణ మాఫీ మన ఉద్యోగుల సహకారంతో విజయవంతంగా పూర్తి చేస్తున్నామని తెలిపారు. వరద బాధితుల సహాయార్థం పాక్స్,డిసిసిబి, టీజీ క్యాబ్ నుండి ఒక కోటి యాభై లక్షల రూపాయల ముఖ్యమంత్రి సహాయనిధికి అందజేసినట్లు పేర్కొన్నారు.డీసీసీబీ ఉద్యోగుల వేతన సవరణ కోసం కమిటీని ఏర్పాటు చేయడం జరిగిందని, చర్చలు కొనసాగుతున్నాయన్నారు. త్వరలోనే డిసిసిబి ఉద్యోగులకు కూడా ప్రయోజనకరమైన పీఆర్సీ అందించబడుతుందని స్పష్టం చేశారు.తమ వంతు సహకారం టీజీ క్యాబ్ ఉద్యోగుల యూనియన్ అసోసియేషన్ కు ఎల్లవేళల ఉంటుందన్నారు.అనంతరం యూనియన్ నాయకులు చైర్మన్ ని శాలువాతో సన్మానించి మెమెంటో అందజేశారు.ఈ కార్యక్రమంలో యూనియన్ అద్యక్షులు రాంబాబు,ఏఐసీబీఈఎఫ్ చైర్మన్ కుమార్ బోస్,ఏఐసీబీఈఎఫ్ ప్రధాన కార్యదర్శి రవి కుమార్, ఏపీటీబీఫ్ అద్యక్షులు రవీంద్ర నాథ్, టీసీసీబీఈఎ చైర్మన్ జనార్ధన్ రావు, షేక్ అలిముద్దీన్, నాగేందర్, ప్రవీణ్,ఎంప్లాయీస్ యూనియన్ నాయకులు,బ్యాంక్ ఉద్యోగులు పాల్గొన్నారు.

## మెరుగైన విద్యతో నూతన మెనూ ప్రారంభించిన




-ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి



**మిర్యాలగూడ ఆర్సీ,డిసెంబర్ 14(తరంగాలు):** తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా ప్రవేశపెట్టిన డైట్ చార్జీలు 40% మరియు కాస్మాటిక్ చార్జీలు 200% పెంపుదల నేపథ్యంలో మిర్యాలగూడ పట్టణంలోని తెలంగాణ మైనారిటీ రెసిడెన్షియల్ బాలికల పాఠశాలలో నూతన డైట్ & కాస్మాటిక్ మెనూ ప్రారంభోత్సవ కార్యక్రమాన్ని మిర్యాలగూడ శాసనసభ్యులు బత్తుల లక్ష్మారెడ్డి ప్రారంభించారు.ఈ సందర్భంగా విద్యార్థులతో కలిసి భోజనం చేసిన లక్ష్మారెడ్డి, ఆరోగ్యకరమైన ఆహారం అందించడం ద్వారా విద్యార్థులు మెరుగైన అభ్యసనానికి ఉపకరించబడతారని చెప్పారు. పాఠశాలల విద్యార్థుల ఆరోగ్యం ముఖ్యమని, అందుకే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేతృత్వంలో డైట్ మరియు కాస్మాటిక్ చార్జీల పెంపు నిర్ణయం తీసుకున్నామని తెలిపారు. 2008 తర్వాత ఇప్పుడు మాత్రమే విద్యార్థుల సంక్షేమానికి అండగా నిలిచిన ప్రజా ప్రభుత్వం ఈ విధమైన చర్యలు తీసుకుందని గుర్తుచేశారు. విద్యార్థులంతా ఈ అవకాశాలను సద్వినియోగం చేసుకుని చదువులో ప్రతిభ కనబర్చాలని, వారి ద్వారా ఊరికి, ప్రభుత్వానికి గౌరవం పెరగాలని కోరారు.విద్యార్థులకు అవసరమైన నోట్ బుక్స్, స్టడీ మెటీరియల్స్ తదితర అంశాలు ఉన్నాయా లేదా తనకు తెలియజేయాలని విద్యార్థులను ఆదేశించారు.ఈ కార్యక్రమంలో ఎంపీడీవో, ఉపాధ్యాయులు, కాంగ్రెస్ నాయకులు, బిఎల్ఆర్ బ్రదర్స్ పాల్గొన్నారు.

# ఉద్యమకారుడు భాస్కర్ అకాల మరణం బీఆర్ఎస్ కు తీరని లోటు





-తెలంగాణ మలిదశ ఉద్యమంలో మోరె భాస్కర్ ది కీలక పాత్ర

-తెలంగాణ తొలి దశ ఉద్యమానికి ఊపిరులూదిన కొత్తగూడెం

-ఈ ప్రాంతంలో ఉవ్వెత్తున సాగిన మలిదశ ఉద్యమం

-రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర

-కొత్తగూడెం నాగయ్యగడ్డలో దివంగత నేత భాస్కర్ సంతాపసభ



**కొత్తగూడెం,14డిసెంబర్,తరంగాలు:** తెలంగాణ తొలిదశ ఉద్యమానికి కొత్తగూడెం ఊపిరులూదిందని,మలిదశ ఉద్యమం ఉవ్వెత్తున సాగిందని,మలి దశ తెలంగాణ ఉద్యమంలో భాస్కర్ కీలకపాత్ర పోషించాడని,ఉద్యమకారుడు భాస్కర్ అకాల మరణం బీఆర్ఎస్ పార్టీకి తీరని లోటని రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర అన్నారు.శనివారం కొత్తగూడెం నాగయ్యగడ్డలో ఏర్పాటు చేసిన దివంగత నేత భాస్కర్ సంతాపసభలో ఎంపీ రవిచంద్ర,బీఆర్ఎస్ కొత్తగూడెం జిల్లా అధ్యక్షుడు రేగా కాంతారావు, మాజీ ఎమ్మెల్యే వనమా వెంకటేశ్వరరావు,జేఏసీ ఛైర్మన్ ఉప్పల వెంకట రమణలతో కలిసి సంతాపసభకు హాజరై ప్రసంగించారు. అంతకుముందు ఎంపీ రవిచంద్ర, కాంతారావు, వెంకటేశ్వరరావు, వెంకటరమణలు భాస్కర్ చిత్రపటానికి పూలుజల్లి ఘనంగా నివాళు లర్పించారు. స్వర్గీయ భాస్కర్ సతీమణి పార్వతి, కుమారులు పవన్ కళ్యాణ్,చాణక్యలను పరామర్శించి, పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పంపించిన రూ.5లక్షల చెక్కును అందజేశారు. కుటుంబానికి కొండంత అండగా ఉంటామని వద్దిరాజు,రేగా, వనమా,ఉప్పల భరోసానిచ్చారు.ఆ తర్వాత జరిగిన సంతాపసభలో ఎంపీ రవిచంద్ర మాట్లాడుతూ ఎన్నికల ఇంచార్జిగా తాను ఇక్కడకు వచ్చినప్పుడు భాస్కర్ పరిచయమయ్యారని,పార్టీ పట్ల నిబద్ధత కలిగిన నాయకుడని, బాధ్యతాయుతంగా పనిచేసే వారన్నారు.దీక్షా దివస్ సందర్భంగా ఆయన్ను సన్మానించానని, పార్లమెంట్ సమావేశాలలో ఉన్న తనకు భాస్కర్ మృతి చెందినట్లు తెలిసి దిగ్భ్రాంతి చెందానన్నారు. ఆయన అకాల మరణం పార్టీకి తీరని లోటని, ఆయన గత స్మృతులను ఎంపీ రవిచంద్ర నెమరువేసుకున్నారు. భాస్కర్ కుటుంబానికి బీఆర్ఎస్ ఎల్లవేళలా కొండంత అండగా ఉంటుందని,ఆయన కుమారులు పవన్ కళ్యాణ్, చాణక్యల చదువులు, ఉద్యోగాల కల్పనకు, భవిష్యత్తుకు కేటీఆర్ తోపాటు తాము సాయపడతామని ఎంపీ వద్దిరాజు భరోసానిచ్చారు. ఉద్యమకారుల త్యాగాలు వెలకట్టలేనివని, పార్టీ వారికి కొండంత అండగా నిలుస్తుందని, కాపాడుకుంటుందని ఎంపీ రవిచంద్ర చెప్పారు. సభలో కాంతారావు మాట్లాడుతూ,భాస్కర్ తో తనకు 35ఏండ్ల సాన్నిహిత్యం ఉందని,తన గెలుపు కోసం కృషి చేసిన మంచి నాయకుడన్నారు.ఆ కుటుంబానికి ఉడుతాభక్తిగా పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ రూ.5లక్షల చెక్కును పార్లమెంట్ సమావేశాలలో తీరిక లేకుండా ఉన్నప్పటికీ ఎంపీ రవిచంద్ర ద్వారా పంపించారని తెలిపారు.ఈ సందర్భంగా వనమా మాట్లాడుతూ భాస్కర్ పార్టీ కార్యక్రమాలలో చురుగ్గా పాల్గొనేవారని,ఆయన అకాల మరణం పూడ్చలేనిదని చెప్పారు.సభకు బీఆర్ఎస్ నాయకుడు రాజుగౌడ్ అధ్యక్షత వహించారు.ఈ సభలో వెంకటరమణ మాట్లాడుతూ,మలిదశ ఉద్యమంలో భాస్కర్ తో కలిసి పనిచేసిన రోజులను గుర్తు చేసుకున్నారు. స్వర్గీయ భాస్కర్ చిత్రపటానికి తెలంగాణ ఉద్యమకారులు పగడాల నరేందర్,తొగరు రాజశేఖర్, నవనతన్,అనుదీప్ తదితర ప్రముఖులు పూలుజల్లి శ్రద్ధాంజలి ఘటించారు.

## సమగ్ర శిక్ష కాంట్రాక్ట్ ఉద్యోగ, కార్మికులందరినీ క్రమభద్దీకరించాలి

లింగంగౌడ్



**మిర్యాలగూడ ఆర్సీ, డిసెంబర్ 14 (తరంగాలు):** సమగ్ర శిక్ష కాంట్రాక్ట్ ఉద్యోగులందరినీ ప్రభుత్వం వెంటనే క్రమబద్ధీకరించాలని బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి జాజుల లింగంగౌడ్ డిమాండ్ చేశారు.ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ గత ఐదు రోజులుగా వారు నిరవధిక సమ్మె చేస్తున్నారని విద్యాశాఖలోని సమగ్ర శిక్ష మన రాష్ట్రంలో విద్యారంగ అభివృద్ధిలో కీలక పాత్ర పోషిస్తున్నదన్నారు.ఈ రంగంలో పనిచేస్తున్న ఉద్యోగ ,కార్మికులను రోస్టర్, మెరిట్, రూల్ ఆఫ్ రిజర్వేషన్, మరియు రాత పరీక్ష ద్వారా జిల్లా కలెక్టర్ చైర్మన్ గా ఉన్న కమిటీ చే ఇంటర్వ్యూలలో కనబరిచిన ప్రతిభ ఆధారంగా ఎంపిక చేసి వివిధ స్థాయిలలో విధులు నిర్వహిస్తున్నారు. గత 18 సంవత్సరాల నుండి సర్వ శిక్ష ఉద్యోగులు పాఠశాల విద్య అభివృద్ధి కోసం వారి నైపుణ్యాన్ని మరియు కృషిని అందిస్తున్నారు. వీరిలో చాలామంది ఆర్థికంగా వెనుకబడిన పేద కుటుంబానికి చెందినవారు.వీరి యొక్క స్థితిగతులను దృష్టిలో ఉంచుకొని ప్రభుత్వం వెంటనే వారి సమస్యల పరిష్కారం కొరకు సమ్మె చేస్తున్న వారిని తక్షణం ప్రభుత్వం చర్చలకు ఆహ్వానించి సమస్య పరిష్కారానికి చొరవ చూపాలని జాజుల పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో బీసీ విద్యార్థి సంఘం స్టేట్ ప్రెసిడెంట్ గొడుగు మహేష్ యాదవ్, విద్యార్థి సంఘం స్టేట్ ఆర్గనైజింగ్ సెక్రటరీ పాలకూర కిరణ్ గౌడ్,బీసీ విద్యార్థి సంఘం స్టేట్ కోఆర్డినేటర్ కొప్పుల చందు గౌడ్, ఎల్బీనగర్ యువజన సంఘం అధ్యక్షుడు స్వామి కుమార్, బీసీ విద్యార్థి సంఘం గ్రేట్ హైదరాబాద్ జనరల్ సెక్రటరీ అనంతుల సాయి కుమార్ తదితరులు పాల్గొన్నారు

## కార్యకర్తలకు ఎల్లవేళలా అండగా ఉంటా

పలు బాధిత కుటుంబాలకు కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ ఝాన్సీరెడ్డి పరామర్శ





**రాయపర్తి,14డిసెంబర్,తరంగాలు:** కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు,నాయకులకు ఎల్లవేళలా అందుబాటులో ఉండి అండగా ఉంటూ కంటికి రెప్పలా కాపాడుకుంటానని పాలకుర్తి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ హనుమాండ్ల ఝాన్సీ రెడ్డి భరోసా ఇచ్చారు.మండలంలోని మైలారం గ్రామానికి చెందిన కాంగ్రెస్ ఎస్సీ సెల్ మండల అధ్యక్షులు చిర్ర మల్లయ్య సతీమణి మాజీ డిసిసిబి డైరెక్టర్ చిర్ర ఉప్పలమ్మ,గత కొద్ది కాలంగా పక్షవాతంతో బాధపడుతూ చికిత్స అనంతరం ఇంటి వద్ద విశ్రాంతి తీసుకుంటుండగా శనివారం బాధిత కుటుంబ సభ్యులను ఝాన్సీ రెడ్డి పరామర్శించి, వారి ఆరోగ్య పరిస్థితి గురించి అడిగి తెలుసుకుని, త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు.అనంతరం కాంగ్రెస్ పార్టీ యువజన నాయకులు బొమ్మినేని గౌతమ్ రెడ్డి తాత బొమ్మినేని సత్తిరెడ్డి అనారోగ్యంతో మృతిచెందగా వారి కుటుంబ సభ్యులను ఝాన్సీ రెడ్డి పరామర్శించి తన ప్రగాఢ సానుభూతి తెలిపారు.ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు జాటోత్ హమ్య నాయక్,మండల పార్టీ అధ్యక్షులు ఈదులకంటి రవీందర్ రెడ్డి,గ్రామ పార్టీ అధ్యక్షులు ఐరెడ్డి ఎల్లారెడ్డి,స్థానిక నాయకులు, ప్రజలు,తదితరులు పాల్గొన్నారు.

## ధాన్యం కొనుగోలు వేగవంతం చేయండి

-కొనుగోలు కేంద్రాన్ని పరిశీలించిన అగ్రికల్చర్.ఏ ఓ. వాణి



**పాలేరు, 14 డిసెంబర్ (తరంగాలు)** ధాన్యం కొనుగోలు వేగవంతం చేయాలని, కచ్చితంగా ప్రభుత్వ నిబంధనల ప్రకారం కొనుగోలు చేయాలని కూసుమంచి మండల అగ్రికల్చర్ అధికారిణి రామడుగు వాణి ఐకేపీ సిబ్బందికి సూచించారు. కూసుమంచి మండలం జీళ్ళచెరువు గ్రామంలో ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాన్ని కూసుమంచి ఏఓ వాణి పరిశీలించారు. కొనుగోలు కేంద్రంలో ధాన్యం తూకాలను పరిశీలించారు. రైతులతో మాట్లాడారు. తూర్పాలు పోసే విషయంలో రైతులు ఏఓతో మాట్లాడారు. కచ్చితంగా ధాన్యం తూర్పాలు పట్టాల్సిందేనని తెలిపారు. గ్రేడ్ మ్యాచర్ 17 వచ్చిన ధాన్యంను కొనుగోలు చేస్తామని తెలిపారు. రైతులు సహకరిస్తే త్వరగా కొనుగోలు పూర్తి చేస్తామని హామి నిచ్చారు. అలాగే ఇప్పటి వరకు జీళ్ళచెరువు కొనుగోలు కేంద్రం నుంచి 3673క్వింటాళ్ల ధాన్యం కొనుగోలు చేయడం జరిగిందన్నారు. ఇంకో 5వేల క్వింటాళ్ల ధాన్యం కొనుగోలు కేంద్రంలో ఉన్నాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏఈవో రవీందర్, నాయకులు పెండ్ర అంజయ్య, పోటు లెనిన్, మార్కెట్ కమిటీ డైరెక్టర్ మొక్క ఉపేందర్ గ్రామశాఖ అధ్యక్షుడు కొండా శ్రీనివాస్ రావు, కాసాని వెంకన్న, గోపగాని వీరబాబు, గోపి లక్ష్మయ్య, సోషల్ మీడియా అధ్యక్షుడు బెజవాడ శ్రీకాంత్, రైతులు సీతారాములు, నాగేశ్వరరావు, అంబాల శ్రీను, సత్యనారాయణ, ఐకేపీ గ్రామ దీపికా కత్తి నాగమణి, సిబ్బంది రజని, సుజాత, వెంకటలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

# పరకాల పట్టణాన్ని ఎడ్యుకేషనల్ హబ్ గా తీర్చిదిద్దుతా

-ప్రభుత్వ డిగ్రీ కళాశాల భవనానికి భూమి పూజ చేసిన ఎమ్మెల్యే రేవూరి





**పరకాల,14డిసెంబర్,తరంగాలు:** పరకాల పట్టణ కేంద్రాన్ని ఒక ఎడ్యుకేషనల్ హబ్ గా మారుస్తానని పరకాల శాసనసభ్యులు రేవూరి ప్రకాశ్ రెడ్డి అన్నారు.శనివారం పరకాల పట్టణ కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఐదు కోట్ల రూపాయల నిధులతో నూతన ప్రభుత్వ డిగ్రీ కళాశాల భవన నిర్మాణ పనులకు పరకాల శాసనసభ్యులు రేవూరి ప్రకాశ్ రెడ్డి శంకుస్థాపన చేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ పరకాలను ఎడ్యుకేషనల్ హబ్ గా డెవలప్ చేస్తానని అన్నారు.ఇప్పటికే నియోజకవర్గానికి ఇంటిగ్రేటెడ్ స్కూల్ మంజూరయిందని,ఇండోర్ స్టేడియం,నూతన లైబ్రరీ ఏర్పాటు చేస్తానన్నారు. విద్యార్థుల సంక్షేమానికి కాంగ్రెస్ ప్రభుత్వం పెద్దపీట వేస్తుందని,అలాగే ఇప్పటికే రెసిడెన్షియల్ స్కూల్ లకు 40 శాతం డైట్,కాస్మోటిక్ ఛార్జీలు పెంచామని అన్నారు.అన్ని కులాల పేద విద్యార్థులకు మెరుగైన వైద్య కల్పనే లక్ష్యంగా యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్స్ లో అంతర్జాతీయ విద్యా ప్రమాణాలతో పాటు ఇతర మౌలిక సదుపాయాలను ప్రభుత్వం కల్పిస్తుందన్నారు.పేద విద్యార్థులకు అంతర్జాతీయ ప్రమాణాలతో కూడిన నాణ్యమైన విద్యను అందించడమే తమ ప్రభుత్వ లక్ష్యమని తెలిపారు.డిగ్రీ కళాశాల నిర్మాణ పనులను త్వరితగతిన పూర్తి చేయాలని,వచ్చే అకాడమిక్ ఇయర్ లో ప్రారంభం చేయుటకు సిద్ధంగా ఉంచాలని అధికారులను ఆదేశించారు.ఈ కార్యక్రమంలో పరకాల మున్సిపల్ చైర్ పర్సన్ సోదా అనితా రామకృష్ణ,మార్కెట్ కమిటీ చైర్మన్ చందుపట్ల రాజిరెడ్డి,కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు కొయ్యడ శ్రీనివాస్,కౌన్సిలర్లు, నాయకులు, కార్యకర్తలు,అధికారులు,అధ్యాపకులు తదితరులు పాల్గొన్నారు.

తరంగాలు
Tharangalu Daily News Paper
RNI . TELTEL / 2022 / 83463

# నాణ్యమైన విద్యతోపాటు పౌష్టికాహారం అందించమే లక్ష్యం






**-వరంగల్ జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారదా**
**-విద్యార్థులతో కలిసి కలెక్టర్ భోజనం చేసిన కలెక్టర్**
**-వరంగల్ పట్టణంలోని ఉర్సు మహాత్మ జ్యోతి భా పూలే గురుకుల పాఠశాలలో కామన్ డైట్ కార్యక్రమంలో పాల్గొన్న కలెక్టర్.**



**వరంగల్,14 డిసెంబర్,తరంగాలు:** విద్యార్థులకు నాణ్యమైన విద్యతోపాటు పౌష్టికాహారం అందించాలనే ఉద్దేశంతో రాష్ట్ర ప్రభుత్వం శనివారం నుండి కామన్ డైట్ కార్యక్రమాన్ని అమలు చేస్తుందని వరంగల్ జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారదా పేర్కొన్నారు.శనివారం వరంగల్ నగరంలోని ఉర్సు ప్రాంతంలో గల మహాత్మా జ్యోతిభా పూలే బాలికల ఆశ్రమ పాఠశాలలో నిర్వహించిన కామన్ డైట్ కార్యక్రమంలో కలెక్టర్ డాక్టర్ సత్య శారద ముఖ్య అదితిగా పాల్గొని ప్రాంభించారు.ఈ సందర్బంగా పాఠశాలలో ఉపాద్యాయులతో కలియతిరిగి అన్ని తరగతులను, పరిసరాలను కలెక్టర్ పరిశీలించారు.ఈ సందర్భంగా కలెక్టర్ విద్యార్థుల తల్లిదండ్రులతో మాట్లాడి వారి అభిప్రాయాలు తెలుసుకున్నారు. నూతన కామన్ డైట్ మెనూ, హ్యాండ్ బుక్ ను కలెక్టర్ ఆవిష్కరించిన అనంతరం విద్యార్థులతో కలిసి కలెక్టర్ భోజనం చేశారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ విద్యార్థులు ఇష్టపడి చదివి భారత పౌరులుగా ఎదగాలని తల్లితండ్రులకు ఉపాధ్యాయులకు మంచి పేరు తీసుకురావాలన్నారు.డైట్ చార్జీలను 3 నుంచి 7వ తరగతి విద్యార్థులకు 950 నుంచి 1330 రూపాయలకు, 8 నుంచి 10వ తరగతి విద్యార్థులకు 1100 నుంచి 1540 రూపాయలకు, ఇంటర్ నుంచి పీజీ విద్యార్థులకు 1500 నుంచి 2100 రూపాయలకు ప్రజా ప్రభుత్వం పెంచిందని,అదేవిధంగా కాస్మెటిక్ చార్జీలను బాలికలకు 7వ తరగతి వరకు 55 నుంచి 175 రూపాయల వరకు, 11 సంవత్సరాల వయస్సు పై గల బాలికలకు 75 నుంచి 275 రూపాయలకు, బాలురు 7వ తరగతి వరకు 62 నుంచి 150 రూపాయల వరకు, 11 సంవత్సరాల వయస్సు పై గల బాలురకు 62 నుంచి 200 రూపాయలకు పెంచినట్లు కలెక్టర్ తెలిపారు. గురుకులాలకు గ్రీన్ ఛానల్ ద్వారా వెంటనే బిల్లులు చెల్లించేలా చర్యలు చేపట్టడం జరిగిందని, నాణ్యత కూడిన వస్తువులు సరకులు మాత్రమే పంపిణీ జరగాలని,నాణ్యత లోపిస్తే కఠిన చర్యలు తప్పవని కలెక్టర్ తెలిపారు. పాఠశాలతో పాటు పరిసరాలు పరిశుభ్రంగా ఉండేలా ఉపాధ్యాయులు ప్రత్యేక దృష్టి సారించాలన్నారు. ఖచ్చితంగా మెనూ ప్రకారం భోజనాన్ని అందిస్తూ రిజిస్టర్ నమోదు చేస్తూ పాటించాలని సూచించారు.రోజువారి భోజనం బాగుందా లేదా అని విద్యార్థుల కమిటీ ద్వారా ఎప్పటికప్పుడు మానిటరింగ్ చేస్తూ నాణ్యమైన ఆహారాన్ని అందించాలని ఆదేశించారు. అంతకుముందు విద్యార్థులు చేసిన నృత్య ప్రదర్శనలు ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో జిల్లా బీసీ సంక్షేమ అధికారి పుష్పలత, తాసిల్దార్ నాగేశ్వరరావు, ప్రిన్సిపల్ అంజిరెడ్డి, ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# విద్య వ్యవస్థను బలోపేతం చేసేందుకు ప్రజా ప్రభుత్వం చర్యలు






**-ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి**
**-మహాత్మ జ్యోతి పూలే బాలుర హాస్టల్ లో కామన్ డైట్ ను ప్రారంభించిన ఎమ్మెల్యే**
**-చిన్నారులతో కలిసి భోజనం చేసిన... ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి**

**నర్సంపేట ఆర్సీ :14 డిసెంబర్, తరంగాలు:** విద్య వ్యవస్థను బలోపేతం చేసేందుకు ప్రజా ప్రభుత్వం చర్యలు తీసుకొంటున్నదని, అందులో భాగంగానే కామన్ డైట్ మెనూ అమలు చేసున్నామని నర్సంపేట శాసనసభ్యులు దొంతి మాధవరెడ్డి అన్నారు.శనివారం వరంగల్ జిల్లా నర్సంపేట పట్టణంలోని మహాత్మ జ్యోతిబాయ్ పూలే గురుకుల విద్యాలయంలో నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి కామన్ డైట్ మెనూ ను ప్రారంభించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే విద్యాలయాన్ని సందర్శించి తరగతులను, పరిసరాలను పరిశీలించారు.అనంతరం ఆయన విద్యార్థులతో కలిసి భోజనం చేసి విద్యార్థులు తల్లిదండ్రులతో చర్చ గోష్ట్ నిర్వహించారు.ఈ సందర్బంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఉన్నత చదువులు చదివి రాబోయే తరానికి ఆదర్శంగా నిలవాలని ఆకాంక్షించారు.త్వరలో నియోజకవర్గంలో యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్సి స్కూల్ కు శంకుస్థాపన చేయనున్నట్లు తెలిపారు. త్వరలో గురుకులాలకు అద్దె భవనాల సమస్యను నిర్మూలిస్తామని తెలిపారు.తెలంగాణ ప్రజా ప్రభుత్వంలో విద్యా వైద్యానికి అధిక ప్రాధాన్యత ఇస్తున్నామని, విద్యార్థులకు పౌష్టికాహారం అందించడం కోసం మెస్ చార్జీలు, కాస్మెటిక్ చార్జీలు 40 శాతం పెంచి ఇవ్వడం జరుగుతుందని, నేడు రాష్ట్ర ప్రభుత్వంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో విద్యార్థుల ఆరోగ్యం, విద్య పట్ల చిత్తశుద్ధితో సేవలందిస్తున్నామని అద్దె భవనంలో నిర్వహిస్తున్న, గురుకులాలను శాశ్వత ప్రభుత్వ భవనాలు నిర్మించి విద్యార్థులకు సకల సౌకర్యాలు కల్పిస్తామని అన్నారు.ఈ సందర్భంగా విద్యార్థినిలు నిర్వహించిన సాంప్రదాయ నృత్యాలు తిలకించి, శాసనసభ్యులు విద్యార్థులను అభినందించారు.ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ మంగ, స్పెషల్ ఆఫీసర్ భాగ్యలక్ష్మి, మార్కెట్ కమిటీ చైర్మన్ పాలయి శ్రీనివాస్, మున్సిపాలిటీ ఫ్లోర్ లీడర్ వేముల సాంబయ్య గౌడ్, కౌన్సిలర్లు బత్తిని రాజేందర్, శీలం రాంబాబు,పి ఎస్ ఎస్ సి చైర్మన్ బొబ్బల రమణారెడ్డి. తదితరులు పాల్గొన్నారు.

## వివాహ శుభాకాంక్షలు తెలియజేసిన
# పరకాల మున్సిపల్ చైర్మన్ సోదా అనిత రామకృష్ణ

**పరకాల డిసెంబర్ 14 తరంగాలు**
శనివారం రోజున పరకాల వాస్తవ్యులు సాదు సుమలత- సత్య కుమార్తె హారిక- అరుణ్ కుమార్ ల వివాహ కార్యక్రమంలో పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించి వివాహ శుభాకాంక్షలు తెలియజేసిన పరకాల మున్సిపల్ చైర్మన్ సోదా అనిత రామకృష్ణ మున్సిపల్ కౌన్సిలర్స్ నల్లెల్ల జ్యోతి అనిల్ కుమార్, పసుల లావణ్య రమేష్, మార్క ఉమా రఘుపతి గౌడ్, ఏకు రాజు, ఎస్సీ సెల్ మండల అధ్యక్షుడు బొమ్మ కంటి చంద్రమౌళి, కాంగ్రెస్ పార్టీ నాయకులు జూపాక కిషన్ తదితరులు పాల్గొన్నారు.



# పెరకసింగారం బొడ్రాయి మహాప్రతిష్ఠ.

**-మాజీ శాసనసభ్యులు కందాళ ఉపేందర్ రెడ్డి**
**-సతీమణి విజయమ్మ, కుమార్తె దీపిక**



**పాలేరు ఆర్సీ .14డిసెంబర్ (తరంగాలు).**
పెరకసింగారం గ్రామంలో పలు దేవాలయాలకు ప్రకటించిన 5,00,000 లక్షల రూపాయలను గ్రామ పెద్దల సమక్షంలో అందజేశారు.ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు వేముల వీరయ్య, మహిళా అధ్యక్షురాలు అలివేలమ్మ , గ్రామ శాఖ సంద్ర బజారు, మాజీ సోసైటీ చైర్మన్ బొక్క వెంకట నరసింహారెడ్డి,దొంగరి శ్రీనివాస్ రావు, బుర్ర వెంకటేశ్వర్లు, సంద్ర వెంకన్న, బత్తుల శ్రీను, బత్తుల వీరయ్య,ఈర్ల,కిక్కినేని ఉపేందర్, వెంకన్న, మాజీ సొసైటీ చైర్మన్ జూకూరి ఉపేందర్,గౌని ఉపేందర్, కుర్రి ముత్తయ్య పార్టీ నాయకులు బానోత్ కిషన్ నాయక్, సోషల్ మీడియా అధ్యక్షుడు వడ్త్యా బాలకృష్ణ, కో ఆప్షన్ సభ్యులు అల్లి,బీసీ సెల్ నూకల మల్లయ్య,మక్కపల్లి రామకృష్ణ,వడ్త్యా సైదులు, దాసరి వెంకన్న, స్థానిక నాయకులు తదితరులు పాల్గొన్నారు..

# పెరిక సింగారం బొడ్రాయి ప్రతిష్టా కార్యక్రమంలో పాల్గొన్న మంత్రి.





**పాలేరు ఆర్సీ.14డిసెంబర్ (తరంగాలు).**
పెరిక సింగారం బొడ్రాయి ప్రతిష్ట మహెూత్సవ కార్యక్రమంలో పాల్గొని పూజలు నిర్వహించిన తెలంగాణ రాష్ట్ర రెవెన్యూ గృహ నిర్మాణ సమాచార శాఖ మంత్రివర్యులు గౌరవ శ్రీ పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి అదేవిధంగా గ్రామంలో నిర్వహించిన హెూమ పూజ కార్యక్రమంలో పాల్గొన్నారు.గ్రామంలో నూతనంగా నిర్మించిన. ముత్యాలమ్మ దేవాలయాల ప్రతిష్ట కార్యక్రమం బంగారు మైసమ్మ ఆలయాల దగ్గర పూజలు నిర్వహించారు .ఈ కార్యక్రమంలో కూసుమంచి క్యాంపు కార్యాలయం ఇన్చార్జి శ్రీ భీమిరెడ్డి శ్రీనివాసరెడ్డి ,మాజీ ఎంపీపీ జూకూరు గోపాలరావు, కంచర్ల జీవన్ రెడ్డి చాట్ల పరుశురాం, చాట్ల సత్యనారాయణ, మాజీ ఎంపీటీసీ సభ్యులు మోదుగు వీరభద్రం, మాజీ సర్పంచ్ వాసంశెట్టి వెంకటేశ్వర్లు. ఏఎంసీ డైరెక్టర్ తిప్పని సరోజన, కందుకూరి లక్ష్మీనారాయణ, ఉపేందర్, గ్రామ పెద్దలు. భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# ఖమ్మం కార్పొరేట్ పాఠశాల కంటే ధీటుగా తెలంగాణ ప్రభుత్వం

**-ప్రతి నియోజకవర్గంలో ఇంటిగ్రేట్ పాఠశాలలను నిర్మిస్తోంది.**
**-మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి .**



**పాలేరు ఆర్సీ. 14డిసెంబర్ (తరంగాలు).**
పాలేరు నియోజకవర్గంలోని తిరుమలాయపాలెం మండలం మాదిరిపురం ప్రభుత్వ గిరిజన వసతి గృహాన్ని మంత్రి సందర్శించారు. అనంతరం కామన్ డైట్ మెనూను మంత్రి పొంగులేటి ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. ఎన్నికల్లో ఇచ్చిన హామీలతో పాటు ఇవ్వని హామీలను కూడా ప్రభుత్వం అమలు చేస్తుందన్నారు. పేద విద్యార్థులకు మెరుగైన విద్యను అందించేందుకు ప్రభుత్వం కృషి చేస్తోందని తెలిపారు. గత ప్రభుత్వం విద్యను నిర్వీర్యం చేసిందని మండిపడ్డారు. గతంలో పౌల్ట్రీ షెడ్ లలో చదువుకునే పరిస్థితి, గత ప్రభుత్వ హయాంలో ఉందని అన్నారు.కానీ ఇప్పుడు ఆ పరిస్థితి లేదన్నారు మంత్రి. ఇంటి దగ్గర ఫుడ్ కంటే పాఠశాలల్లో పెట్టే ఫుడ్ ఎంతో రుచికరంగా ఉంటుందన్నారు. కార్పొరేట్ పాఠశాలకంటే ధీటుగా ఈ ప్రభుత్వం ప్రతి నియోజకవర్గంలో ఇంటిగ్రేట్స్ పాఠశాలలను నిర్మిస్తోందన్నారు. ఆర్థిక వనరులు సహకరించిన కారణంగా ఎన్నికల్లో ఇచ్చిన హామీలన్నింటినీ అమలు చేయలేక పోతున్నామన్నారు. ఆర్థిక వనరుల సమకూర్చుకున్న తర్వాత ఇవ్వని హామీలను కూడా అమలు చేస్తామన్నారు. గతంలో అసంపూర్తి గా వదిలేసిన వాటన్నిటినీ మా ప్రభుత్వం పూర్తిచేస్తోందని మంత్రి పొంగులేటి అన్నారు. పేదోడి పిల్లలు మంచిగా చదవాలనే ఉద్దేశంతో కాస్మోటిక్స్ చార్జీలను ప్రభుత్వం పెంచిందన్నారు. విద్యార్థినీ, విద్యార్థులను తమ పిల్లలుగా చూసుకోవాలని మంత్రి పొంగులేటి ఉపాధ్యాయులకు సూచించారు.

## బి ఎల్ ఆర్ బ్రదర్స్ ఆధ్వర్యంలో మహా అన్నప్రసాద వితరణ





**మిర్యాలగూడ ఆర్సీ, డిసెంబర్ 14(తరంగాలు):** బి ఎల్ ఆర్ బ్రదర్స్ సంస్థ ఆధ్వర్యంలో స్థానిక అయ్యప్ప స్వామి దేవాలయంలో నిర్వహిస్తున్న మహా అన్నప్రసాద వితరణ కార్యక్రమం శనివారం 25వ రోజుకు చేరింది. ఈ సందర్భంగా, విరాళదాతలు, సంఘ సభ్యులు, మరియు విశ్వసనీయుల నుంచి అన్నదానం అందజేసే కార్యక్రమంలో విశేషమైన స్పందన వచ్చింది.అన్నదాన కార్యక్రమానికి ప్రత్యేక ఆహ్వానం అందించి, ఓం శ్రీ స్వామియే శరణమయ్యప్ప అన్నదాన ప్రభువే శరణమయ్యప్ప అంటూ వారు ఆశీర్వదించారు.ఈ కార్యక్రమంలో పెద్ద సంఖ్యలో స్థానికులు పాల్గొని అన్నప్రసాద వితరణలో భాగస్వామ్యులయ్యారు. 25 రోజులుగా జరుగుతున్న ఈ కార్యక్రమం, సమాజానికి పెద్ద సాయంగా నిలుస్తుంది.

**ముఖ్యసభ్యులు:**

బి ఎల్ ఆర్ బ్రదర్స్ ప్రతినిధులు స్థానిక ప్రజాప్రతినిధులు అయ్యప్ప స్వామి వారి దేవాలయ వ్రతులు ఈ కార్యక్రమం, పౌరహిత్య పనులు మరియు సమాజ సేవలో కీలకమైన దోహదం చేస్తోంది.

# నాణ్యమైన విద్య, పౌష్టికాహారం అందించడమే ప్రభుత్వ లక్ష్యం





**-కుడా ఛైర్మన్ ఇనగాల వెంకట్రామ్ రెడ్డి**

**-సంగెం మండల కేంద్రంలోని గురుకుల ఎస్టీ బాయ్స్ హాస్టల్ పిల్లలతో కలిసి బోజనం చేసిన ఛైర్మన్**

**సంగెం,14 డిసెంబర్, తరంగాలు:** విద్యాసంస్థల్లో నాణ్యమైన విద్య, పౌష్టికాహారం అందించడమే ప్రజా ప్రభుత్వ లక్ష్యమని కుడా ఛైర్మన్ ఇనగాల వెంకట్రామ్ రెడ్డి అన్నారు.గురుకుల విద్యాలయాలు,సంక్షేమ వసతి గృహాల విద్యార్థులకు రాష్ట్ర ప్రభుత్వం కల్పిస్తున్న వసతులు డైట్ అండ్ కాస్మోటిక్స్ పైన చార్జిలు పెంచిన సందర్భంగా శనివారం సంగెం మండల కేంద్రంలోని ఎస్టీ గురుకుల బాలుర హాస్టల్ లో జరిగిన కార్యక్రమంలో ఆయన పాల్గొని నూతన కామన్ డైట్ ను లాంఛనంగా ప్రారంభించారు.అనంతరం పాఠశాల ఆవరణంలోని వంట గది,బాత్ రూములు,పిల్లల కోసం చేస్తున్న వంటలను పరిశీలించారు.విద్యార్థులకు వడ్డించనున్న అన్నం, కూరలను పరిశీలించి నాణ్యత లోపం లేకుండా చూసుకోవాలని,ఆహార పదార్థాల్లో నాణ్యత లోటు ఉంటే చర్యలు తప్పవన్నారు. పిల్లలు మరియు వారి తల్లి తండ్రులతో కలిసి భోజనం చేశారు. అనంతరం కుడా చైర్మన్ విద్యార్థులతో బోధన ఎలా ఉందని, ఎలాంటి ఆహారం అందిస్తున్నారని అడిగి తెలుసుకున్నారు. పేరెంట్స్ మీటింగ్ నిర్వహిస్తున్నారా అని ఆరా తీశారు.పాఠశాలలో ఏవైనా సమస్యలు ఉంటే ప్రిన్సిపాల్, కలెక్టర్ దృష్టికి తీసుకొచ్చి పరిష్కరించుకోవాలని, ప్రభుత్వం డైట్ అండ్ కాస్మోటిక్ చార్జీలను పెంచిందని, విద్యార్థులకు నాణ్యమైన భోజనంతో పాటు, విద్యను అందించేందుకు చర్యలు తీసుకుంటుందన్నారు. ఉపాధ్యాయులు విద్యార్థులకు మనో ధైర్యం కల్పించి వంద శాతం ఉత్తీర్ణత సాధించేలా చూడాలని అన్నారు.భవిష్యత్తులో గ్రీన్ ఛానల్ ద్వారా మెస్ చార్జీలు చెల్లిస్తామన్నారు. విద్యార్థులకు ఏకారుప దుస్తులు, పుస్తకాలు అన్ని రకమైన కిట్లు అందిస్తున్నామని, తెలంగాణ వ్యాప్తంగా ఉన్న ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ గురుకులాల్లో మెరుగైన సౌకర్యాలు ఉండేలా ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని, రానున్న పబ్లిక్ పరీక్షల్లో విధ్యార్థుల నుండి మంచి రిజల్ట్స్ సాధించేలా ప్రణాళిక రూపొందించాలని విద్యార్థులకు నాణ్యమైన ఆహారం, వసతి సదుపాయాలు కల్పించాలని, అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తే చర్యలు తప్పవని ఈ సందర్భంగా అన్నారు.ఈ కార్యక్రమంలో ఎమ్మార్వో రాజ్ కుమార్ ఎంపిడివో, ప్రిన్సిపాల్,ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులకు పోషకాహారం,ఉన్నత ప్రమాణాలతో కూడిన విద్యా బోధన ప్రభుత్వ లక్ష్యం





**-డైట్ అండ్ కాస్మోటిక్ చార్జీలు పెంచిన ఘనత సీఎం రేవంత్ రెడ్డీకే దక్కింది**

**-రెసిడెన్సియల్ బాలికల పాఠశాలను సందర్శించిన ఎమ్మెల్యే నాగరాజు,కలెక్టర్ సత్య శారద**





**హనుమకొండ,14డిసెంబర్,తరంగాలు:** ఉన్నత ప్రమాణాలతో కూడిన విద్యా బోధన, నాణ్యతపరమైన భోజన సదుపాయాలను కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం కల్పిస్తుందని వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు అన్నారు.శనివారం తెలంగాణ రాష్ట్ర ప్రజా ప్రభుత్వం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క మల్లు నేతృత్వంలో చేపట్టిన డైట్ అండ్ కాస్మోటిక్ చార్జీల మెనూ ప్రారంభ కార్యక్రమంలో భాగంగా హసన్ పర్తి మండల పరిధిలోని తెలంగాణ రెసిడెన్సియల్ బాలికల పాఠశాలను హనుమకొండ జిల్లా ఇంచార్జ్ కలెక్టర్ సత్య శారద తో కలిసి వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు సందర్శించి హాస్టల్ డార్మెట్రీలను పరిశీలించి అనంతరం కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం పెంచిన 40శాతం ఛార్జిలను అమలును ప్రారంభించారు.ఈ సందర్బంగా ఎమ్మెల్యే నాగరాజు, కలెక్టర్ సత్య శారద పాఠశాల పరిసరాలు,తరగతి గదులు,భోజనశాల, హాస్టల్, మరుగుదొడ్లు, మూత్రశాలలను పరిశీలించారు. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో ఎమ్మెల్యే నాగరాజు మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన తరువాత వసతి గృహాలలో చదువుకుంటున్న విద్యార్థులకు గత 16 సంవత్సరాల నుండి ఉన్న డైట్ అండ్ కాస్మోటిక్ చార్జీలను 200 పైగా పెంచడం జరిగిందన్నారు.అన్ని వసతి గృహాలు,గురుకుల విద్యా సంస్థలలోని విద్యార్థిని, విద్యార్థుల వ్యక్తిగత పరిశుభ్రత అవసరాలను అలాగే పేద సామాజిక ఆర్థిక నేపథ్యాల విద్యార్థులకు పోషకాహార అవసరాలను తీర్చడానికి కాంగ్రెస్ ప్రభుత్వం ప్రత్యేక దృష్టిని సారించిందన్నారు.ప్రపంచ స్థాయి విద్యా,పాఠ్యేతర మౌలిక సదుపాయాలను అందించడంలో యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్స్ కాంప్లెక్స్ ఏర్పాటు వంటి వినూత్న కార్యక్రమాలు చేపట్టి విద్యార్థుల అభివృద్ధికై నిబద్ధతను చూపించడం జరిగిందన్నారు. రాష్ట్రవ్యాప్తంగా ఏకరీతి ఆహార ప్రణాళికను ఏర్పాటు చేయడం,డైట్ తయారీ,సర్వింగ్ మెథడాలజీ యొక్క ప్రమాణీకరణ చేపట్టి తెలంగాణ రాష్ట్రంలోని ప్రతి మారుమూల వసతి గృహాలు, గురుకుల విద్యా సంస్థలలోని విద్యార్థిని, విద్యార్థులకు పోషకమైన ఇంకా రుచికరమైన ఆహారాన్ని అందించడం లక్ష్యంగా పెట్టుకుందన్నారు.ఈ విధమైన నిబద్ధత భారతదేశంలోనే మొదటిది, ప్రపంచంలోని ఏ దేశంలోనూ ఈ విధమైన కార్యాచరణ చేపట్టడం జరగలేదని ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు పేర్కొన్నారు. స్టోర్జ్ లేఅవుట్ కిచెన్ ఫ్లోర్ మేనేజ్ మెంట్ ప్రొవిజన్ ప్రొక్యూర్మెంట్, డిస్ట్రిబ్యూషన్ తోపాటు డైనింగ్ ఏరియా మేనేజ్మెంట్, ఫుడ్ సర్వింగ్ ప్రాక్టీస్ ల ప్రమాణీకరణ వంటివి ఆహార సరఫరా నాణ్యతను నిర్ధారిస్తుందన్నారు. ఆహారంలో ఎలాంటి కలుషితం కాకుండా, ఫుడ్ పాయిజనింగ్ వంటివి జరగకుండా కాంగ్రెస్ ప్రభుత్వం ప్రత్యేక చర్యలు చేపట్టడం జరిగిందని తెలిపారు. తదుపరి నెలల్లో ప్రణాళికాబద్ధమైన నిరంతర శిక్షణ,పర్యవేక్షణ జరుగుతుందని అన్నారు. అదేవిదంగా పాఠశాలకు తన సొంత నిధులతో ఫ్యాన్స్, విద్యార్థులకు స్పోర్ట్స్ మెటీరియల్ అందజేస్తానని హామీ ఇచ్చారు. అనంతరం మైనారిటీ విద్యార్థులు,వారి తల్లిదండ్రులతో కలిసి భోజనం చేశారు. ఈ కార్యక్రమాలలో స్థానిక ప్రజా ప్రతినిధులు, అధికారులు, విద్యార్థులు,వారి తల్లితండ్రులు, తదితరులు పాల్గొన్నారు.

## బాధిత కుటుంబాలకు మాజీ ఎమ్మెల్యే పెద్ది పరామర్శ





**నర్సంపేట ఆర్సీ, 14డిసెంబర్,తరంగాలు:** దుగ్గొండి మండలం వెంకటాపురం గ్రామం లో ఇటీవల మృతి చెందిన పలు కుటుంబాలను నర్సంపేట మాజీ శాసనసభ్యులు పెద్ది సుదర్శన్ రెడ్డి పరమార్శించారు.శనివారం గ్రామంలోని హింగే శోభన్ కుటుంబాన్ని పరామర్శించారు.అనంతరం అదే గ్రామానికి చెందిన ముగ్గురు వ్యక్తులు మృతిచెందగా వారి పార్థివా దేహాలకు పెద్ద సుదర్శన్ రెడ్డి పూల మాల వేసి నివాళులర్పించారు. అనంతరం బాధిత కుటుంబ సభ్యులను పరామర్శించి,అంత్యక్రియలకు ఆర్థిక సహాయం అందజేశారు. దుగ్గొండి గ్రామ బి ఆర్ ఎస్ పార్టీ నాయకులు కామిశెట్టి ప్రశాంత్ నానమ్మ కామిశెట్టి నరసమ్మ మరణించగా వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు. చంద్రయ్య పల్లి గ్రామ బి.ఆర్.ఎస్ పార్టీ నాయకులు గైని రాములు తల్లి గైనీ సమ్మక్క ఇటీవల మరణించగా వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు, మాజీ జెడ్పి వైస్ చైర్మన్, నియోజకవర్గ యూత్ కన్వీనర్, మాజీ ఎంపీపీ, ఎంపీటీసీలు, సర్పంచులు, మండల పార్టీ సీనియర్ నాయకులు పాల్గొన్నారు.

## పరకాల ఏసీపి గారిని కలిసిన కాంగ్రెస్ నాయకులు




**నడికూడ డిసెంబర్ 14 తరంగాలు**

శనివారం రోజున నూతనంగా పరకాలకు విచ్చేసిన పరకాల ఏసీపీ సతీష్ బాబు ని మర్యాదపూర్వంగా కలిసి శాలువాతో సన్మానించడం జరిగింది. ఈ కార్యక్రమంలో నడికూడ మండల ప్రధాన కార్యదర్శి డాక్టర్. మలహాల్ రావు, నడికూడ యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడు అప్పం కుమారస్వామి, నడికూడ గ్రామ పార్టీ అధ్యక్షుడు తాళ్ల నవీన్ ముదిరాజ్, ఎస్సీ సెల్ మండల ప్రధాన కార్యదర్శి దుప్పటి సదానందంలు కలిసి వారి సేవలు ప్రజలకు ఎల్లవేళలా అందించాలని కోరడం జరిగింది.

# పాలేరు లో సిపిఎం కు పూర్వవైభం తీసుకువస్తాం..

**-ప్రజా సమస్యలపై నిరంతరం పోరాటాలు నిర్వహిస్తాం...**
**-మహాసభలో తీసుకున్న నిర్ణయాలను అమలు చేస్తాం.**
**-సిపిఎం పాలేరు నియోజకవర్గ ఇన్చార్జి బండి రమేష్.**



**పాలేరు ఆర్సీ.డిసెంబర్ (తరంగాలు).** కూసుమంచి పాలేరు నియోజకవర్గంలో గతంలో బలమైన పార్టీగా ఉందని, ప్రజా సమస్యలపై నిరంతరం పోరాటాలు నిర్వహిస్తూ.. సిపిఎం తరఫున ఎన్నికల్లో పోటీ చేసి ఎమ్మెల్యేగా గెలిచిన చరిత్ర సిపిఎం పార్టీకి ఉందని ,ఆ పూర్వ వైభవాన్ని రానున్న రోజులో పాలేరు నియోజకవర్గంలో సిపిఎం పార్టీకి మళ్ళీ పూర్వవైభం తీసుకు రావడానికి కృషి చేస్తానని సిపిఎం పాలేరు డివిజన్ ఇన్చార్జి బండి రమేష్ తెలిపారు. శనివారం మండల కేంద్రంలోని పద్మా రెడ్డి భవనం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. పాలేరు నియోజకవర్గంలో సుమారు 270 గ్రామాలు ఉన్నాయని అన్ని గ్రామాలలో పార్టీ బలోపేతానికి కృషి చేస్తామని. రానున్న రోజుల్లో ప్రజాసమస్యలను,ప్రజా ఉద్యమాలు నిర్మిస్తామని తెలిపారు. అలాగే నియోజకవర్గంలో ఎస్సీ,ఎస్టీ ప్రాంతాలలో సమస్యలపై పోరాటాలు నిర్వహించి, ఆయా గ్రామాలలో పార్టీ నిర్మాణానికి ప్రయత్నం చేస్తామని, అలాగే గతంలో దళితవాడల అభివృద్ధికై తమ్మినేని వీరభద్రం. కెవిపిఎస్ ఆధ్వర్యంలో సైకిల్ యాత్ర నిర్వహించారని తెలిపారు. దళిత, గిరిజన వాడల్లో సిపిఎం పార్టీ నిర్మాణానికి, పార్టీ అభివృద్ధికి కృషి చేస్తామని తెలిపారు.పాలేరు, వైరా, సత్తుపల్లి, మధిర, ఖమ్మం డివిజన్ లో కమిటీలను ఏర్పాటు చేస్తామని, పార్టీ మహాసభల్లో తీసుకున్న నిర్ణయాలను అమలు చేసి పార్టీ అభివృద్ధికి నిరంతరం చేస్తానని కృషి చేస్తామని తెలిపారు. ఓట్లు, సీట్లు ముఖ్యం కాదని, ప్రజా సమస్యలే ఏజెండాగా పనిచేసి పార్టీ బలోపేతానికి కృషి చేస్తామని, అలాగే నిరంతరం ప్రజాక్షేత్రంలో పనిచేస్తామని తెలిపారు. పార్టీ అభివృద్ధికి ప్రజా పోరాటాల్లో రైతు సంఘం, వ్యవసాయ కార్మిక సంఘం, వివిధ ప్రజా సంఘాలను కలుపుకొని ప్రజా సమస్యలపై ఉద్యమాలు నిర్మించి, ప్రజలను చైతన్య పరచటమే కమ్యూనిస్టు పార్టీ యొక్క ముఖ్య లక్షమని, ఆ లక్ష్యాన్ని చేరుకునేందుకు నిరంతరం ప్రజాక్షేత్రంలోనే ప్రజా ఉద్యమ నిర్మించి పనిచేస్తామని తెలియజేశారు. సిపిఎం మండల కార్యదర్శి తోటకూరి రాజశేఖర్(రాజు) అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు షేక్ బషీరుద్దీన్, గుడవర్తి నాగేశ్వరరావు,ఖమ్మం రూరల్ మండల కార్యదర్శి సుదర్శన్ రెడ్డి, తిరుమలాయపాలెం మండల కార్యదర్శి కొమ్ము శ్రీను,పాలేరు డివిజన్ నాయకులు మల్లెల సన్మానరావు, యడవెల్లి రమణారెడ్డి, మండల కమిటీ సభ్యులు మూడు గన్య నాయక్, పాల్గొన్నారు.

# గురుకుల పాఠశాలల్లో మౌళిక వసతుల కల్పనకు పెద్దపీట వేస్తున్న ప్రజా ప్రభుత్వం

**-ఎంజేపీలో నూతన డైట్,కాస్మోటిక్ ల మెనూ ఆవిష్కరించిన ఎమ్మెల్యే రేవూరి**







**దామెర,14డిసెంబర్,తరంగాలు:** కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం అన్ని ప్రభుత్వ సంక్షేమ గురుకుల పాఠశాలల్లో మౌళిక వసతుల కల్పనకు పెద్ద పీట వేస్తుందని పరకాల శాసనసభ్యులు రేవూరి ప్రకాశ్ రెడ్డి అన్నారు.కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం కల్పిస్తున్న వసతులు డైట్ అండ్ కాస్మోటిక్ చార్జీల పెంపు లాంచ్ కార్యక్రమంను శనివారం దామెర మండలం ఒగలాపూర్ లోని సైలాన్ బాబా దర్గా సమీపంలోని మహాత్మ జ్యోతిరావు పూలే తెలంగాణ బీసీ సంక్షేమ గురుకుల పాఠశాల,కళాశాలలో పరకాల శాసనసభ్యులు రేవూరి ప్రకాశ్ రెడ్డి ప్రారంభించారు.నూతన డైట్,కాస్మోటిక్ లకు సంబంధించిన మెనూ ఎమ్మెల్యే ఆవిష్కరించారు. అనంతరం పాఠశాలలోనీ డైనింగ్ హాల్, ల్యాబ్, వంటగది,క్రీడా ప్రాంగణాన్ని ఎమ్మెల్యే పరిశీలించారు.అంతకుముందు జ్యోతి ప్రజ్వలన చేసి,ప్రభుత్వం అందిస్తున్న నూతన దుస్తులను పంపిణీ చేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ పెంచిన డైట్, కాస్మోటిక్ చార్జీల వివరాలను తెలిపేలా బ్యానర్లను ప్రతి గురుకుల హాస్టల్ లో తప్పనిసరిగా ఏర్పాటు చేయాలని, మెనూ ప్రకారం భోజనాన్ని అందించాలన్నారు.ప్రతి గురుకుల,విద్యాసంస్థ పరిసరాలను పరిశుభ్రంగా ఉండే విధంగా చర్యలు చేపట్టాలన్నారు.పెంచిన డైట్ చార్జీలకు అనుగుణంగా విద్యార్థులకు నాణ్యతా ప్రమాణాలతో కూడిన పౌష్టిక ఆహారాన్ని తప్పనిసరిగా అందే విధంగా చర్యలు చేపట్టాలన్నారు.ప్రభుత్వం గురుకుల హాస్టల్ విద్యార్థులకు 40 శాతం డైట్ చార్జీలను,కాస్మోటిక్ చార్జీలను విద్యార్థినులకు 275,విద్యార్థులకు రూ 200 కు పెంచిందని అన్నారు.గురుకుల విద్యార్థుల కోసం పౌష్టిక ఆహారాన్ని అందిస్తుందన్నారు.అన్ని కులాల పేద విద్యార్థులకు మెరుగైన వైద్య కల్పనే లక్ష్యంగా యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్స్ లో అంతర్జాతీయ విద్యా ప్రమాణాలతో పాటు ఇతర మౌలిక సదుపాయాలను ప్రభుత్వం కలిగిస్తుందన్నారు. కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం విద్య,వైద్యం,సంక్షేమానికి అధిక ప్రాధాన్యత ఇస్తుందని,గురుకుల హాస్టల్ విద్యార్థులకు నాణ్యత ప్రమాణాలతో కూడిన పౌష్టికాహారాన్ని విద్యార్థులకు అందిస్తుందన్నారు. గురుకుల పాఠశాలాల అభివృద్ధికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రత్యేక దృష్టి పెట్టారని, పాఠశాలలో ఏమైనా సమస్యలు ఉంటే నేరుగా తెలియజేయాలి అన్నారు. గత ప్రభుత్వం విద్యార్థులను పట్టించుకోలేదని, బిఆర్ఎస్ నాయకులు కావాలనే గురుకుల పాఠశాలపై విమర్శలు చేస్తున్నారని తెలిపారు.రాష్ట్ర ప్రభుత్వం అన్ని ప్రభుత్వ సంక్షేమ గురుకుల పాఠశాలలకు పెద్దపీట వేస్తుందని,ప్రతి విద్యార్థికి నాణ్యమైన విద్యను అందించడమే రాష్ట్ర ప్రభుత్వ లక్ష్యమన్నారు.ఉపాధ్యాయులకు పలు సూచనలు చేసి,విద్యార్థులకు ఎలాంటి ఆటంకం కలగకుండా చూడాలని,ఉపాధ్యాయులు విద్యార్థుల సర్వతోముఖాభివృద్ధికి తోడ్పడాలని పేర్కొన్నారు.

# విద్యార్థుల భవిష్యత్తుకు కాంగ్రెస్ ప్రత్యేక ప్రణాళిక

**-విద్యతోపాటు క్రీడలకు కూడా ప్రభుత్వం పెద్దపీట**
**-ఏఎంసీ చైర్మన్ గంట సంజీవరెడ్డి**



**కేసముద్రం, డిసెంబర్ 14, (తరంగాలు)** కేసముద్రం మండల కేంద్రంలోని అమీనాపురం గ్రామంలోని జ్యోతిరావు పూలే బాలికల గురుకులంలో రాష్ట్ర ప్రభుత్వం డైట్,కాస్మెటిక్ చార్జీలు పెంచిన సందర్భంగా గురుకులంలో తల్లిదండ్రులు పిల్లలతో సమావేశం ప్రిన్సిపాల్ సుజాత అధ్యక్షతన ఏర్పాటు చేయడం జరిగింది.ఈ సమావేశానికి ముఖ్య అతిథులుగా వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ గంట సంజీవరెడ్డి,స్థానిక ఎంపీడీవో క్రాంతి,సింగిల్ విండో వైస్ చైర్మన్ అంబటి మహేందర్ రెడ్డి పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఆ పాఠశాల ప్రిన్సిపాల్ మాట్లాడుతూ డైట్,కాస్మోటిక్ చార్జీలు 40 శాతం రాష్ట్ర ప్రభుత్వం పెంచి.. పెంచిన మొత్తం రూపాయలను ఖాతాలో జమ చేయడం జరిగిందనీ ఈ సందర్భంగా ప్రభుత్వానికి కృతజ్ఞలు తెలియజేశారు.మార్కెట్ కమిటీ చైర్మన్ మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి క్యాబినెట్ గురుకులాల యొక్క స్థితిగతులను ఆలోచించి 10 సంవత్సరాల నుండి పిల్లల యొక్క డైట్ కాస్పోటిక్ చార్జీలను పెంచకపోవడం వలన వారికి పౌష్టిక ఆహారము అందక ఇబ్బంది పడుతున్నారని తెలుసుకొని 40 శాతం పెంచిన ఘనత కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వానికి దక్కుతుందని అన్నారు.అదేవిధంగా గతంలో కాంగ్రెస్ ప్రభుత్వం డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి అధికారంలో ఉన్నప్పుడు ప్రభుత్వ పాఠశాలలో పేద బడుగు బలహీన వర్గాల పిల్లలు తెలుగు మీడియంలో కాకుండా ఇంగ్లీష్ మీడియం లో చదవాలి అనే ఒక ఆకాంక్షతోని ఆనాడు వారు తీసుకున్నటువంటి నిర్ణయం ఈరోజు పేద విద్యార్థులందరికీ ఇంగ్లీష్ విద్య అందుతూ ధనవంతుల పిల్లలతో సమానంగా చదువుకునే అవకాశం కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం కల్పించిందన్నారు.ఈనాడు కూడా కాంగ్రెస్ ప్రభుత్వము మిస్ డైట్, కాస్మోటిక్ చార్జీలు పెంచి వారి యొక్క కష్టాలను తీర్చే విధంగా డైట్ కాస్పోటిక్ ఛార్జీలు పెంచడం హర్షనీయం అన్నారు.అదేవిధంగా సీఎం కప్ పేరిట గ్రామీణ స్థాయి నుండి క్రీడలను నిర్వహించి మండల స్థాయి జిల్లా స్థాయి,రాష్ట్రస్థాయి వరకు నిర్వహించాలని పిల్లల్లో మానసిక స్థితిని పెంపొందించి వారిని తీర్చిదిద్దాలని, స్పోర్ట్స్ యూనివర్సిటీని కూడా ఏర్పాటు చేయడం అంటే పిల్లల పట్ల ప్రభుత్వానికి ఎంత చిత్తశుద్ధి ఉందో ఇంతకన్నా నిదర్శనం లేదని అన్నారు.పిల్లలందరూ మంచిగా చదువుకొని అందరికీ పేరు ప్రతిష్ట తేవాలని సందర్భంగా కోరారు.ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, పిల్లలు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం విద్యా రంగం అభివృద్ధి పై చర్యలు

**విధ్యార్థులు చక్కగా చదువుకొవాలి**
**మండల పరిషత్ అభివృద్ధి అధికారి పెద్ది ఆంజనేయులు**




**పరకాల డిసెంబర్ 14 తరంగాలు** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం హాస్టల్ విద్యార్థులకు మెస్ చార్జీలు 40 శాతం పెంచిన సందర్భంగా శనివారం రోజున పరకాల యస్.సి బాలుర హాస్టల్ లో విద్యార్థులు మరియు వారి తల్లిదండ్రులతో కలిసి కామన్ డైట్ మెనూ ప్రారంభించి బోజనం చేయడం జరిగింది. ఈ సందర్భంగా మండల పరిషత్ అభివృద్ధి అధికారి పెద్ది ఆంజనేయులు మాట్లాడుతూ ప్రభుత్వం విద్యా రంగం పై దృష్టి సారించి అన్ని విధాలుగా చర్యలు తీసుకుంటుదని విద్యార్థులు శ్రద్ధగా చదువుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో హాస్టల్ వార్డెన్ అమృతరావు విద్యార్థులు తతల్లిదండ్రులు పాల్గొన్నారు.

# కురుమ విద్యార్థి వసతి గృహ ప్రారంభోత్సవానికి తరలిన జోగిపేట గొర్ల కాపరుల సంఘం నేతలు



**జోగిపేట,14డిసెంబర్,తరంగాలు:** కురుమ విద్యార్థి వసతి గృహం ప్రారంభోత్సవ కార్యక్రమానికి జోగిపేట శివలింగ గొర్ల కాపరుల సంఘం సభ్యులు తరలి వెళ్లారు.శనివారం హైదరాబాద్ లోని కోకాపేటలో నిర్మించిన కురుమ విద్యార్థి వసతి గృహాన్ని రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి,కర్ణాటక ముఖ్యమంత్రి సిద్ధ రామయ్య,హర్యాన గవర్నర్ బండారు దత్తాత్రేలు ప్రారంభించనున్న సందర్భంగా జోగిపేట శివలింగ గొర్ల కాపరుల సంఘం నాయకులు భారీ సంఖ్యలో వాహనాలలో తరలివెళ్లారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కోకాపేటలో కురుమ విద్యార్థి వసతి గృహం ఏర్పాటు చేయడం హర్షణీయమన్నారు.ఈ సందర్భంగా సంఘం నాయకులు తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

# ఎస్ఆర్ఎస్పీ కెనాల్ కాలువ, బ్రిడ్జి మరమ్మత్తు పనులు చేపట్టాలి

**-ఎమ్మెల్యే నాగరాజుకు వినతిపత్రం సమర్పించిన ల్యాబార్తి గ్రామస్థులు**



**వర్ధన్నపేట,14డిసెంబర్,తరంగాలు:** ఎస్ఆర్ఎస్పీ కెనాల్ కాలువ,బ్రిడ్జికి శాశ్వత మరమత్తు పనులు చేపట్టాలని వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు ను ల్యాబర్తి గ్రామస్థులు కోరారు.శనివారం హనుమకొండలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ల్యాబర్తి గ్రామ కాంగ్రెస్ నాయకులు, గ్రామస్థులు ఎమ్మెల్యే నాగరాజు ను మర్యాదపూర్వకంగా కలసి వినతిపత్రం సమర్పించారు.ల్యాబర్తి గ్రామంలోని ఆకేరు వాగు బ్రిడ్జికి శాశ్వత మరమత్తు పనులు అదేవిదంగా ఎస్ఆర్ఎస్పీ కెనాల్ కాలువ మరమ్మతులు పనులు త్వరితగతిన చేపట్టినట్లయితే ఆయకట్టు రైతులకు ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని తెలిపారు. గ్రామస్థుల వినతి పట్ల ఎమ్మెల్యే నాగరాజు సానుకూలంగా స్పందిస్తూ త్వరలోనే మరమత్తు పనులను ప్రారంభించే విధంగా చర్యలు చేపడుతానని,నియోజకవర్గంలో ప్రతి ఎకరాకు సాగునీటిని అందించి సస్యశ్యామలంగా ఉండేలా కృషి చేస్తానని అన్నారు.ఈ కార్యక్రమంలో ల్యాబర్తి గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు చిదుముల్ల భాస్కర్, నాయకులు సంకినేని దేవేందర్ రావు,సీనియర్ కాంగ్రెస్ నాయకులు మిట్టపల్లి రమేష్,మడత ప్రశాంత్ గౌడ్,అడ్డగట్ట రాములు,బలుగూరి దేవేందర్ రావు,తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా సెమీ క్రిస్మస్ వేడుకలు




**-లోడి సాంఘిక సేవా సంస్థ ఆధ్వర్యంలో పిల్లలందరికీ క్రొత్త బట్టలు,న్యూట్రిషన్ సపోర్టు పంపిణి**

**-అలరించిన సాంస్కృతిక కార్యక్రమాలు,ఆటపాటలు..**

**-లోడి సాంఘిక సేవా సంస్థ సేవలు అభినందనీయం..**

**-క్రిస్మస్ శుభాకాంక్షలు తెలిపిన మోస్ట్ రెవరెండ్ డాక్టర్ ఉడుముల బాల వరంగల్ బిషప్ డీ.డీ**

**కాజీపేట,14డిసెంబర్,(తరంగాలు):** లోడీ సాంఘిక సేవా సంస్థ ఆధ్వర్యంలో డైరెక్టర్ ఫాదర్ ఇన్నారెడ్డి అధ్యక్షతన సెమీ క్రిస్మస్ వేడుకలు ఘనంగా నిర్వహించారు.ఈ వేడుకలో హెచ్ఐవి ఇన్ఫెక్టెడ్ అండ్ ఎఫెక్టెడ్,దివ్యాంగుల పిల్లలు 450 మంది పాల్గొన్నారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మోస్ట్ రెవరెండ్ డాక్టర్ ఉడుముల బాల వరంగల్ బిషప్ డీ.డీ మాట్లాడుతూ క్రిస్మస్ వెలుగులు సంతోషం ఎల్లపుడూ అందరికీ ఆ దేవుని ఆశీస్సులు ఉండాలని ప్రార్థిస్తూ అందరికీ శుభాకాంక్షలు తెలిపారు.లోడి సాంఘిక సేవా సంస్థ ఆధ్వర్యంలో పిల్లలందరికీ క్రొత్త బట్టలు,న్యూట్రిషన్ సపోర్టు చేస్తున్నట్లు తెలిపారు.వీరి సేవలు అభినందనీయమని అన్నారు.ఇలాంటి కార్యక్రమాలు ఎల్లప్పుడూ కొనసాగించాలని కోరుకుంటున్నానని పిల్లలను ఆశీర్వదించారు.ఈ వేడుకలో సాంస్కృతిక కార్యక్రమాలు,ఆటపాటలు పిల్లలను ఎంతగానో అలరించాయి.ఈ కార్యక్రమం లో కాజీపేట సర్కిల్ ఇన్స్పెక్టర్ సుధాకర్ రెడ్డి,క్రీస్తు జ్యోతి ఇంజనీరింగ్ కాలేజ్ డైరెక్టర్ ఫాదర్ విజయ్ పాల్ రెడ్డి,యూనియన్ బ్యాంక్ ఎస్బిఐ బ్యాంక్ మేనేజర్ పాల్గొన్నారు.ఈ కార్యక్రమాన్ని నిర్వహించడానికి సహకరించిన లోడి సంస్థ స్టాఫ్ కోఆర్డినేటర్ వీరబాబు తన బృందం పాల్గొని భోజనాలు ఏర్పాటు చేసి అనంతరం క్రిస్మస్ శుభాకాంక్షలు తెలిపారు.































# ప్రభుత్వ నిబంధనలు పాటించని ప్రైవేట్ పాఠశాల

-సెలవు రోజుల్లో పాఠశాల కొనసాగింపు

-పాఠశాల తీరుతో విద్యార్థుల్లో మానసిక ఒత్తిడి






**కేసముద్రం, డిసెంబర్ 14,( తరంగాలు)**
కేసముద్రం గ్రామంలోని ఓ ప్రముఖ ప్రైవేట్ పాఠశాల యాజమాన్యం ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా పాఠశాల కొనసాగిస్తున్నారని పలువురి ఆరోపణలు వెల్లువొత్తుతున్నాయి విద్యార్థులు సెలవు రోజులలో ఆట పాటలతో కొంత మానసికంగా శారీరకంగా దృఢపరుచుకోవడం కోసం ప్రభుత్వం సెలవు దినాలు ప్రకటిస్తుండగా అవేవీ పట్టించుకోకుండా సదరు స్కూల్ యాజమాన్యం మాత్రం ర్యాంకు నెపంతో స్కూలు పేరు ప్రఖ్యాతలు మరియు నూతన అడ్మిషన్లు పెంచుకోవడానికి విద్యార్థుల మానసిక స్థితిని పెట్టి పరుస్తూ విద్యార్థుల జీవితాన్ని ఫణంగా పెట్టి వారి మానసికంగా కృంగ తీస్తున్నారని పలువురు ఆరోపిస్తున్నారు, ప్రభుత్వ నిబంధనల ప్రకారం రెండో శనివారం ఆదివారం సెలవు దినాలు గా ప్రతి పాఠశాల పాటించాలని ప్రభుత్వం నియమ నిబంధనలు ఉన్నప్పటికీ అవేమీ పట్టించుకోకుండా ప్రైవేట్ స్కూల్ యాజమాన్యం ఇష్టానుసారంగా వ్యవహరిస్తున్నారని ప్రభుత్వ విద్యాశాఖ నిబంధనలు పాటించని ప్రైవేట్ యాజమాన్యంపై విద్య శాఖ అధికారులు శాఖ పరమైన చర్యలు చేపట్టాలని పలువురు కోరుకుంటున్నారు.

## సీఎం రేవంత్ రెడ్డిని విమర్శించే నైతిక అర్హత ప్రజాదరణ లేని మధుసూదనాచారికి లేదు

**టిపిసిసి గీత సెల్ సెక్రెటరీ రావుల వెంకట రమేష్ గౌడ్**



**హనుమకొండ,14డిసెంబర్,తరంగాలు:**
ప్రజాదరణ కోల్పోయిన టిఆర్ఎస్ ఎమ్మెల్సీ మధుసూదనాచారికి అత్యంత ప్రజాదరణ కలిగిన సీఎం రేవంత్ రెడ్డిని విమర్శించే నైతిక అర్హత లేదని టిపిసిసి గీత సెల్ సెక్రెటరీ రావుల వెంకట రమేష్ గౌడ్ విమర్శించారు.కెసిఆర్ మెప్పుకోసం సీఎం రేవంత్ రెడ్డి పై అనుచిత వ్యాఖ్యలు చేస్తే చూస్తూ ఊరుకోమని హెచ్చరించారు.సీఎంకు అహంకారం ఎక్కువ అనుభవం తక్కువ అంటూ మధుసూదనాచారి చేసిన వ్యాఖ్యలను ఖండిస్తున్నామన్నారు.మధుసూదనాచారిని భూపాలపల్లి ప్రజలు ఎప్పుడో మర్చిపోయారని తన ఉనికిని కాపాడుకోవడం కోసమే సీఎం రేవంత్ రెడ్డి పై అనుచిత వ్యాఖ్యలు చేస్తున్నారన్నారు.సీఎం రేవంత్ రెడ్డిపై టిఆర్ఎస్ ఎమ్మెల్సీ మధుసూదనాచారి మరొకసారి నోరు జారితే చూస్తూ ఊరుకోమని వెంకట రమేష్ గౌడ్ హెచ్చరించారు.

## సీఎం తెలంగాణ ప్రజల కోసం పని చేస్తున్నాడా? ప్రైవేట్ కంపెనీల కోసం పనిచేస్తున్నాడా?

**ములుగు జిల్లా జాగృతి మహిళా అధ్యక్షురాలు పూర్రి స్వరూప**



**ములుగు,14డిసెంబర్,తరంగాలు:**
ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తెలంగాణ రాష్ట్ర ప్రజల సంక్షేమం కోసం పని చేస్తున్నాడా లేక ప్రైవేట్ కంపెనీల యాజమాన్యాల కోసం పనిచేస్తున్నాడా? అని ములుగు జిల్లా జాగృతి మహిళా అధ్యక్షురాలు పూర్రి స్వరూప ప్రశ్నించారు. శనివారం జిల్లా కేంద్రంలో ఏర్పాటు చేసిన సమావేశంలో స్వరూప మాట్లాడుతూ అసలు లగచర్ల ఘటన ఏంది లగచర్లలో ఒక ప్రైవేట్ కంపెనీ వ్యక్తి కంపెనీ పెట్టుకుంటడు పెట్టుకుంటే ప్రభుత్వం నుంచి అనుమతులు తీసుకొని స్థానికంగా ఉన్నవాళ్ల ఇష్ట ప్రకారం భూమి ఇస్తే తీసుకొని కంపెనీ పెట్టుకోవాలి లేదు అంటే కంపెనీ పెట్టడం విరమించుకోవాలి అంతే కాని రైతుల భూములు ప్రైవేట్ కంపెనీలకు దారాదత్తం చేయడానికి రేవంత్ రెడ్డి ఎవరని మండిపడ్డారు.రైతుల భూములు అమ్మాలని వాళ్లని బలవంత పెట్టడానికి రేవంత్ రెడ్డి అన్నదమ్ములు ఎవరని,వాళ్ల భూములు గుంజుకుంటామని బెదిరించడానికి ప్రైవేట్ కంపెనీకి తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వానికి ఏమైనా సంబంధం ఉందా అని అన్నారు.ప్రభుత్వం తరఫున రేవంత్ రెడ్డి,రేవంత్ రెడ్డి తరఫున రేవంత్ రెడ్డి అన్నదమ్ములు భూ సేకరణ పేరుతో లగచర్లలో రైతులని ఎందుకు బెదిరిస్తున్నారని,ఎందుకు రైతులను ఇబ్బందులకు గురి చేస్తున్నారని ఘాటు వ్యాఖ్యలు చేసారు.

# తెలంగాణ రాష్ట్రంలో ఉన్న గురుకుల పాఠశాలలు దేశంలో ఏ రాష్ట్రంలో లేవు






-పేద మధ్యతరగతి విద్యార్థులకు మెరుగైన వసతులు కల్పించాలన్నదే ప్రభుత్వ లక్ష్యం

-డైట్ చార్జీలు 40శాతం పెంచడం చాలా సంతోషంగా ఉంది

-ప్రతీ తల్లీ తన బిడ్డ కడుపు నిండా తిన్నదో లేదో అనే ఆలోచిస్తుంది

-మగ పిల్లల కంటే ఆడపిల్లలే బాగా చదువుతున్నారు

-ఉపాధ్యాయులు విద్యార్థులను తమ స్వంత బిడ్డలుగా భావించాలి

-వ్యక్తిగతంగా వారి బాగోగులు చూసుకోవాలి

-విద్యార్థులు మంచిగ తినాలి,కష్టపడి చదవాలి

-తల్లిదండ్రులకు పేరు ప్రఖ్యాతలు తీసుకురావాలి

-స్టేషన్ ఘనపూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి



**జాఫర్ గడ్ ,14డిసెంబర్,తరంగాలు:**
తెలంగాణ రాష్ట్రంలోని పేద మధ్యతరగతి విద్యార్థులకు గురుకులాల ద్వారా నాణ్యమైన విద్యను అందించడంతో పాటు వారికీ పోషక విలువలతో కూడిన ఆహారాన్ని అందించాలనే ఉద్దేశ్యంతో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి విద్యార్థులకు డైట్ చార్జీలు 40శాతం,కాస్మోటిక్ చార్జీలు 200శాతం పెంచారని మాజీ ఉప ముఖ్యమంత్రి,స్టేషన్ ఘనపూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి తెలిపారు.తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన సంక్షేమ వసతి గృహాలు,రెసిడెన్షియల్ పాఠశాలల్లో డైట్, కాస్మోటిక్స్ చార్జీల పెంపు,నూతన మెనూ ప్రారంభోత్సవ కార్యక్రమంలో భాగంగా కరుణాపురంలోని బీసీ గురుకుల పాఠశాల (బాలికలు) జఫర్ గడ్ లోని సోషల్ వెల్ఫేర్ గురుకుల పాఠశాల (బాలికలు)లో ఏర్పాటు చేసిన మెనూ లాంచింగ్ కార్యక్రమానికి జనగామ జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ తో కలసి ఎమ్మెల్యే కడియం శ్రీహరి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు.ఈ సందర్భంగా విద్యార్థులు ఎమ్మెల్యేకు ఘన స్వాగతం పలికారు.అనంతరం ఎమ్మెల్యే కడియం శ్రీహరి మాట్లాడుతూ ప్రతీ విద్యార్థి ఆరోగ్యంగా ఉండాలని, వారికీ పౌష్టిక ఆహారం అందించాలనే లక్ష్యంతో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి డైట్,కాస్మోటిక్ చార్జీలు పెంచారాని తెలిపారు.ఈ కార్యక్రమంలో పాల్గొనడం చాలా సంతోషంగా ఉందని అన్నారు.పెంచిన చార్జీలతో విద్యార్థులకు వారంలో ఏ రోజు ఏ విధమైన భోజనం అందించాలని కొత్త మెనూ ఏర్పాటు చేసి నోటిస్ బోర్డుపై పెట్టడం జరిగిందని తెలిపారు.ఆ మెనూ ప్రకారమే ప్రతీ రోజు భోజనం అందించనున్నట్లు వెల్లడించారు.ఈ డైట్,కాస్మోటిక్ చార్జీల పెంపు రాష్ట్ర వ్యాప్తంగా 6లక్షల మంది విద్యార్థులకు వర్తించనున్నట్లు పేర్కొన్నారు.ప్రతీ రోజు కచ్చితంగా మెనూ ప్రకారం నాణ్యమైన భోజనం విద్యార్థులకు అందే విధంగా చూడాల్సిన బాధ్యత ఉపాధ్యాయులపై ఉంటుందని సూచించారు. ఉపాధ్యాయులు విద్యార్థులను తమ స్వంత బిడ్డలుగా భావించాలని,వ్యక్తిగతంగా వారి బాగోగులు చూసుకోవాలని తెలిపారు.ప్రతీ తల్లీ తన బిడ్డ కడుపు నిండా తిన్నదో లేదో అనే ఆలోచిస్తుంది. ఇకపై ఏ తల్లీ కూడా గురుకులాల్లో చదివే తన బిడ్డ తిండి విషయంలో ఆందోళన చెందాల్సిన అవసరం లేదని అన్నారు.నేను కూడా 4వ తరగతి నుండి పోస్ట్ గ్రాడ్యుయేట్ వరకు ప్రభుత్వ సాంఘిక సంక్షేమ హాస్టల్ లోనే చదువుకున్నానని తెలిపారు.హాస్టల్ లో ఎలాంటి పరిస్థితులు ఉంటాయో నాకు తెలుసని తెలిపారు. చదువులో ఆడపిల్లలే మెరుగైనా ఫలితాలు



సాధిస్తున్నారని, కావున ఆడపిల్లలను చదువుకు దూరం చేయవద్దని తల్లిదండ్రులను కోరారు.మగ పిల్లలకంటే ఆడపిల్లలే చదువులో ముందు ఉంటున్నారని తెలిపారు.విద్యార్థులు ప్రభుత్వం అందిస్తున్న పౌష్టిక ఆహారాన్ని మంచిగా తినాలి,కష్టపడి చదవాలి తల్లిదండ్రులకు, చదువుకున్న పాఠశాలకు మంచి పేరు తీసుకురావాలని సూచించారు.అనంతరం విద్యార్థులు, తల్లిదండ్రులతో కలిసి కలెక్టర్,ఎమ్మెల్యే భోజనం చేశారు.ఈ కార్యక్రమంలో జనగామ జిల్లా అడిషనల్ కలెక్టర్, ఆర్డివో, విద్యా శాఖ అధికారులు, ప్రజా ప్రతినిధులు, విద్యార్థులు,తల్లిదండ్రులు, నాయకులు, కార్యకర్తలు,తదితరులు పాల్గొన్నారు.

# లక్ష లేనిదే లాస్కర్ ఉద్యోగం లేదు... పైరవీ లేనిదే ఫైల్ కదిలేది లేదా?

-జిల్లా అధికారులు పారదర్శకంగా నిరుద్యోగులకు ఉద్యోగాలు ఇవ్వాలి

-బీజేపీ దళిత మోర్చా రాష్ట్ర అధికార ప్రతినిధి జాడి రామరాజు నేత



**ఏటూరునాగారం,14డిసెంబర్,తరంగాలు:**
లక్ష లేనిదే లాస్కర్ ఉద్యోగం లేదు...పైరవీ లేనిదే ఫైల్ కదిలేది లేదా అని జిల్లా అధికారుల తీరుపై బీజేపీ ఎస్సీ మోర్చా రాష్ట్ర అధికార ప్రతినిధి జాడి రామరాజు నేత మండిపడ్డారు.శనివారం మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన సమావేశంలో బీజేపీ దళిత మోర్చా రాష్ట్ర అధికార ప్రతినిధి డాక్టర్ జాడి రామరాజు నేత మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రాజెక్టులు,కాలువలు,చెరువుల నిర్వహణ కోసం జీవో నెంబర్ 4606/సి ఆర్ నెం/1ఎ/2024 ఇరిగేషన్ డిపార్ట్మెంట్ ఎ2 24/10/2024 రోజున జీవో రిలీజ్ చేస్తే ప్రభుత్వ జీవో ప్రకారం 1597లాస్కర్ ఉద్యోగాలు,హెల్పర్ ఉద్యోగాలు 281 ఔట్ సోర్సింగ్ పద్ధతిలో ఉద్యోగ నియామకాలు చేపట్టాలి,కానీ అందుకు విరుద్ధంగా ములుగు జిల్లాలో నియామకాలు చేపట్టడం బాధాకరమని అన్నారు.7వ తరగతి,10వ తరగతి చదువుకొని వయసు మీద పడుతున్న నిరుద్యోగులకు ఈ లాస్కర్,హెల్పర్ ఉద్యోగాలు ఆదివాసీ దళిత వర్గాల నిరుపేదలకు ఔట్ సోర్సింగ్ ఉద్యోగాలు ఇవ్వాలని డిమాండ్ చేశారు.అదేవిదంగా తెలంగాణలో ఆదివాసీ,దళిత,బహుజన వర్గాల ప్రజలకు రాజ్యాధికారమే లక్ష్యంగా పోరాటం చేసినట్టు ప్రచారంలో దూసుకెళ్లిన పంచాయతీ రాజ్,గ్రామీణ అభివృద్ధి,మహిళా,శిశు సంక్షేమ,నీటి సరఫరా శాఖ మంత్రి నియోజకవర్గంలో లక్ష లేనిదే లాస్కర్ ఉద్యోగం వచ్చే అవకాశాలు లేవని,పైరవీ లేనిదే ఫైల్ కదిలే అవకాశాలు లేవన్నారు.లాస్కర్ ఉద్యోగ నియామకాలు కానీ హెల్పర్ ఉద్యోగాలు ఆదివాసీ దళిత వర్గాల నిరుపేదలైన 10 వ తరగతిలో ఉత్తీర్ణులైన 40 సంత్సరాల వయస్సు పైబడిన వారిని ములుగు జిల్లా కలెక్టర్ దివాకర్ టిఎన్,చీఫ్ ఇంజనీర్ ములుగు జిల్లా ఆదివాసీ దళిత బహుజన మైనార్టీ వర్గాల నిరుపేదలైన నిరుద్యోగులను గుర్తించి ఉద్యోగాలు ఇవాలన్నారు.లేని పక్షంలో కాంగ్రెస్ లో జెండాలు మోసే కార్యకర్తలకు ఇవ్వండి తప్పులేదు కానీ అందుకు విరుద్ధంగా కాంగ్రెస్ నాయకుల చుట్టాలు బంధువులకి ఉద్యోగాలు ఇస్తే నీ జెండా మోసిన కార్యకర్తలకు ఎప్పుడు న్యాయం జరుగుతుందో పంచాయతీ రాజ్ గ్రామీణ అభివృద్ధి మహిళా శిశు సంక్షేమ,నీటి సరఫరా శాఖ మంత్రి సీతక్క సమాధానం చెబితే బాగుంటదని అన్నారు. ఇప్పటికైనా ఆదివాసీ దళిత వర్గాల ప్రజలు అర్థం చేసుకొని పైరవీ కు లేకుండా ఫైల్ కూడా కదలకుండా చేసే మైదాన ప్రాంత నాయకుల జెండాలు మోసుకుంటూ మన ప్రాంత అభివృద్ధికి అడ్డుపడుతున్న మైదాన ప్రాంత నాయకులకు మద్దతు ఇస్తూ ఏజెన్సీ ప్రాంత ఆదివాసీ, దళిత నిరుపేదలైన మైనార్టీ ప్రజలకి అన్యాయం జరుగుతున్నా పట్టించుకోని తెరాస,కాంగ్రెస్ నాయకుల వలన మంగపేట, తాడ్వాయి, ఏటూరునాగారం, కన్నాయిగూడెం మండలాల ప్రజలకు ఎలాంటి ప్రయోజనం లేదని అన్నారు.

# వర్ధన్నపేట నియోజకవర్గ అభివృద్ధే ధ్యేయం





**-సిసి రోడ్డు,డ్రైనేజీ పనులకు ఎమ్మెల్యే నాగరాజు శంకుస్థాపన**

**హనుమకొండ,14డిసెంబర్,తరంగాలు:** వర్ధన్నపేట నియోజకవర్గ అభివృద్ధి ధ్యేయంగా పని చేస్తున్నట్లు వర్ధన్నపేట ఎమ్మెల్యే,కేఆర్ నాగరాజు అన్నారు. శనివారం గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని 44,46 డివిజన్ల పరిధిలో సుమారు 4కోట్ల 80 లక్షల రూపాయల స్మార్ట్ సిటీ నిధులతో చేపట్టే అభివృద్ధి పనులకు నగర మేయర్ గుండు సుధారాణితో కలిసి వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు శంకుస్థాపన చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వ హయాంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో అభివృద్ధి,సంక్షేమం జోడేడ్ల మాదిరి సాగుతున్నాయని పేర్కొన్నారు.తెలంగాణ రాష్ట్రంలో నాటి కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో ఇందిరమ్మ ఇల్లు,రేషన్ కార్డులు,ఆరోగ్య శ్రీ కార్డులు అందిచామని మళ్ళీ నేటి ఇందిరమ్మ ప్రభుత్వంలో త్వరలో అర్హులకు రేషన్ కార్డులను,డిజిటల్ ఆరోగ్యశ్రీ కార్డుల జారికీ ప్రభుత్వం సన్నద్ధం అవుతుందన్నారు.ప్రతి నియోజకవర్గానికి 3500 ఇందిరమ్మ ఇళ్లను ప్రభుత్వం నిర్మించడానికి సిద్ధంగా ఉందన్నారు.డిజిటల్ రేషన్,హెల్త్ కార్డుల ప్రక్రియకు ప్రభుత్వం పైలట్ ప్రాజెక్ట్ క్రింద ఒక పట్టణం,ఒక గ్రామాన్ని ఎంచుకునే విషయాన్ని గుర్తు చేశారు. అలాగే ఇచ్చిన మాట ప్రకారం రైతులకు రైతు రుణమాఫీ చేసిన గొప్ప ప్రభుత్వం మన ప్రజా ప్రభుత్వం అని సంక్రాంతి తర్వాత రైతు భరోసా ఇవ్వనున్న ప్రభుత్వం ప్రజా ప్రభుత్వం అని మాటల ప్రభుత్వం కాదని ఇది చేతల ప్రభుత్వం అని అన్నారు.ప్రజలందరూ బిఆర్ఎస్,బిజెపి నాయకుల మాయమాటలకు మోసపోకుండా అన్నం పెట్టే కాంగ్రెస్ పార్టీని అక్కున చేర్చుకోవాలని కోరారు. దశల వారిగా అన్ని డివిజన్లలో సైడ్ డ్రైన్,సీసీ రోడ్ల పనులను చేస్తున్నామని,రోడ్డు నిర్మాణ పనుల్లో స్థానిక కాలనీ వాసులు ప్రభుత్వానికి సహరించాలని కోరారు. కాలనీలలో ఎటువంటి సమస్యలు ఉన్న నా దృష్టికి కానీ నా డయల్ యువర్ ఎమ్మెల్యే 8096107107 కి ఫోన్ చేసి మీ సమస్య మా దృష్టి తీసుకువస్తే వీలైనంత త్వరగా పరిష్కారం చేసే విధంగా కృషి చేస్తామన్నారు.ఈ కార్యక్రమంలో ప్రజా ప్రతినిధులు, మాజీ ప్రజా ప్రతినిధులు,కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు,తదితరులు పాల్గొన్నారు.

## ఎన్.ఎస్.యు.ఐ నాయకుడికి ఎమ్మెల్యే నాగరాజు పరామర్శ



**ఐనవోలు,14డిసెంబర్,తరంగాలు:** ఎన్.ఎస్.యు.ఐ నాయకుడిని వర్దన్నపేట ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు పరామర్శించారు.మండలంలోని పెరుమాండ్ల గూడెం గ్రామానికి చెందిన మండల ఎన్.ఎస్.యు.ఐ అధ్యక్షుడు బొల్లెబోయిన మధు ఇటీవల రోడ్డు ప్రమాదంలో గాయపడగా శనివారం వర్దన్నపేట ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు బాధితుడి నివాసానికి చేరుకున్న సందర్బంలో అతడు లేనందున బాధితుడికి ఫోన్ చేసి పరామర్శించి ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు.ఈ కార్యక్రమంలో టీపీసీసీ లీగల్ సెల్ వైస్ చైర్మన్ నిమ్మాని శేఖర్ రావు,మండల పార్టీ అధ్యక్షుడు సమ్మెట మహేందర్ గౌడ్,గ్రామ పార్టీ అధ్యక్షుడు వెంకటేశ్వర్లు,దయాకర్, సీనియర్ నాయకులు రాయపురం సాంబయ్య, పోలెపల్లి బుచ్చిరెడ్డి,మార్నేని వెంకటేశ్వర రావు, బండి మహేందర్,సేవాదళ్ జిల్లా అధ్యక్షుడు నకరగంటి మోహన్ గౌడ్,ప్రశాంత్,యాకూబ్ పాషా, మండల యూత్ అధ్యక్షుడు కత్తి సుధీర్ గౌడ్, మండల కాంగ్రెస్ మహిళ అధ్యక్షురాలు ఇల్లందుల ఎలీషా,మండల,గ్రామ స్థాయి నాయకులు, కార్యకర్తలు,తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకోవాలి

**-కళ్యాణ లక్ష్మి చెక్కుల పంపిణీ చేసిన ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి**



**నర్సంపేట ఆర్సీ,డిసెంబర్ 14,తరంగాలు:** నర్సంపేట నియోజకవర్గం లోని ప్రజలుప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకోవాలని నర్సంపేట శాసనసభ్యులు దొంతి మాధవరెడ్డి అన్నారు.నర్సంపేట నియోజకవర్గానికి చెందిన 272 మంది లబ్ధిదారులకు కళ్యాణ లక్ష్మీ చెక్కుల పంపిణీ కార్యక్రమాన్ని నర్సంపేట పట్టణం లోని ఎమ్మెల్యే కార్యాలయంలో నిర్వహించారు ఈ కార్యక్రమానికి నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి ముఖ్య అతిథిగా హాజరై కళ్యాణ లక్ష్మి చెక్కులను లబ్ధిదారులకు అందజేశారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రభుత్వ పథకాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని అన్నారు.ఈకార్యక్రమంలో ఆర్డీవో,చైర్మన్లు,ఆరు మండలాల తహసీల్దార్లు,ప్రజా ప్రతినిధులు,నాయకులు,తదితరులు పాల్గొన్నారు.

## కార్పొరేట్ పాఠశాలలకు దీటుగా తెలంగాణ ప్రభుత్వ గురుకులాలు

**బాబాసాహెబ్ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ స్ఫూర్తితో చదవాలి ప్రభుత్వం గురుకులాల విద్యార్థిని, విద్యార్థులను ప్రతిభావంతులను చేయడమే కాంగ్రెస్ పార్టీ లక్ష్యం**



**పరకాల డిసెంబర్ 14 తరంగాలు**



శనివారం రోజున పరకాల పట్టణంలోని తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాల, కళాశాల ఆత్మకూర్ మాతృశ్రీ స్కూల్ పరకాలలో జరిగిన తెలంగాణ ప్రభుత్వం చేపట్టిన గురుకులాల బాట కామన్ డైట్ మెనూ చార్జీల లాంచింగ్ సందర్భంగా తెలంగాణ ప్రభుత్వం విద్యార్థినీ, విద్యార్థులకు పెంచిన సందర్భంగా జరిగిన కార్యక్రమంలో పాల్గొన్న పరకాల మున్సిపల్ చైర్మన్ సోదా అనిత రామకృష్ణ మాట్లాడుతూ బాబాసాహెబ్ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ స్ఫూర్తితో ఆయన సిద్ధాంతం ప్రకారం సమీకరించు బోధించు పోరాడు అని ఆయన బాటలో విద్యార్థిని, విద్యార్థులు అందరూ అదే బాటలో నడుచుకొని భావితరాలకు ఉన్నత విద్య అభ్యసించి ముందుకు సాగే విధంగా నడుచుకోవాలని, అలాగే విద్యార్థులను ప్రతిభవంతులను తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం గురుకులాల విద్యార్థిని, విద్యార్థులను ప్రతిభావంతులను చేయడమే కాంగ్రెస్ పార్టీ ప్రజాపాలన ప్రభుత్వం లక్ష్యం అన్నారు.ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ తక్కల్లపల్లి స్వర్ణలత, పరకాల మండల ఎంఈఓ రమాదేవి, మున్సిపల్ కౌన్సిలర్స్ నల్లెల్ల జ్యోతి అనిల్ కుమార్, పసుల లావణ్య రమేష్, మార్క ఉమా రఘుపతి గౌడ్, ఏకు రాజు, మార్కెట్ డైరెక్టర్ బొమ్మకంటి రుద్రమదేవి చంద్రమౌళి, కాంగ్రెస్ నాయకులు జూపాక కిషన్ తదితరులు పాల్గొన్నారు.

## లింగయ్య చిత్రపటానికి నివాళులర్పించిన బీసీ సంఘ నాయకులు డ్యాగల శ్రీనివాస్

**నర్సంపేట ఆర్సీ,14 డిసెంబర్,(తరంగాలు):**



నర్సంపేట బీసీ సంఘం జిల్లా యూత్ కార్యదర్శి పాలడుగుల శివ తండ్రి పాలడుగుల లింగయ్య ఇటీవల మృతి చెందాడు. శనివారం ఆయన దశదిన కర్మ కార్యక్రమంలో బీసీ నాయకులతో కలిసి బీసీ సంక్షేమ సంఘం వరంగల్ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్, నర్సంపేట నియోజకవర్గ ఇంచార్జ్ డ్యాగల శ్రీనివాస్ ముదిరాజ్ లింగయ్య చిత్రపటానికి నివాళులర్పించారు.ఈ కార్యక్రమంలో బీసీ సంఘం జిల్లా నాయకులు, ముదిరాజ్ సంఘం రాష్ట్ర నాయకులు శానబోయిన రాజ్ కుమార్ ముదిరాజ్, బీసీ సంక్షేమ సంఘం నర్సంపేట పట్టణ ఉపాధ్యక్షులు మద్దెల శ్యామ్ కుమార్ యాదవ్, బీసీ సంక్షేమ సంఘం దుగ్గొండి మండల నాయకులు మంద మల్లేశం ముదిరాజ్, మంద బిక్షపతి ముదిరాజ్, అంబీరు రమేష్, చెల్పూరి మహేష్ చెల్పూరి నరేష్ తదితరులు పాల్గొన్నారు.

## రేపు ప్రజావాణి (గ్రీవెన్స్) కార్యక్రమం రద్దు

**వరంగల్ జిల్లా కలెక్టర్ డా. సత్య శారదా**



**వరంగల్,14 డిసెంబర్, తరంగాలు:** డిసెంబర్ 16వ తేదీన (సోమవారం) వరంగల్ కలెక్టరేట్ లో నిర్వహించే ప్రజావాణి కార్యక్రమాన్ని పరిపాలన పరమైన కారణాల వల్ల రద్దు చేస్తున్నట్లు వరంగల్ జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారదా శనివారం ప్రకటనలో తెలిపారు.ఈ విషయాన్ని గమనించి జిల్లా నలుమూలల నుండి ప్రజలు ఫిర్యాదులు ఇచ్చుటకు కలెక్టరేట్ కార్యాలయానికి రావద్దని, కలెక్టర్ ఆ ప్రకటన లో తెలిపారు.

## ఒకేషనల్ విద్యార్థులకు ఉద్యోగ శిక్షణ

**-సుపత్రిలో శిక్షణ పొందుతున్న విద్యార్థులను పరిశీలించిన ఈ.ఓ శ్రీధర్ సుమన్**




**నర్సంపేట ఆర్సీ,14డిసెంబర్, తరంగాలు :** నెక్కొండ మండల కేంద్రంలోని శ్రీ వికాస్ జూనియర్ కళాశాలలో ఆన్ జాబ్ ట్రేనింగ్ కోసం మండలంలో ఉన్న పలు ఆసుపత్రిలల్లో శిక్షణ పొందుతున్న విద్యార్థులను శనివారం జిల్లా ఇంటర్మీడియట్ విద్యాధికారి శ్రీధర్ సుమన్ ఆకస్మికంగా పరిశీలించారు.అనంతరం శిక్షణ పొందుతున్న విద్యార్థులతో అయన మాట్లాడుతూ ప్రపంచ వ్యాప్తంగా ఆరోగ్య రంగం అత్యంత వెగంగా దినదిన అభివృద్ధి చెందుతుందని అన్నారు. అలాగే విద్యార్థులు శిక్షణ సమయంలో తక్కువ ఖర్చుతినే వైద్య శాఖలో ఉన్నత శిఖరాలకు ఎదగాలని విద్యార్థులకు మనోధైర్యాన్ని ఇచ్చారు. ఆసుపత్రిలో వైద్యం చేసే రోగుల అనారోగ్య సమస్యలను ప్రతిరోజు రికార్డులో రాసుకోని పలు జాగ్రత్తలు వహించాలన్నారు. ఈ కార్యక్రమంలో శ్రీవికాస్ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ తాటిపర్తి అంజన్ రెడ్డి, డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఆనంద్ రావు, జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ మధుకర్ రెడ్డి, డైరెక్టర్ నాగరాజు, పలు ఆసుపత్రుల వైద్యులు, పార్ధు, రమణరెడ్డి, ఆర్ఎంపి రమేష్, అశోక్, కళాశాల అధ్యాపకులు రాము, అశోక్, నజీమ, హరిభూషన్ విద్యార్థులు, పాల్గొన్నారు.

## 80 మంది విద్యార్థులకు దుప్పట్లు పంపిణీ



**నర్సంపేట ఆర్సీ, 14డిసెంబర్,తరంగాలు:** నెక్కొండ మండలంలోని తెలంగాణ బాలికల గురుకుల పాఠశాలలో తెలంగాణ వ్యవసాయ అధికారుల సంఘం వరంగల్ యూనియన్ తరపున ఐదవ తరగతి విద్యార్థులకు దుప్పట్లు పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో తెలంగాణ వ్యవసాయ అధికార సంఘం రాష్ట్ర వైస్ చైర్మన్,జిల్లా వ్యవసాయ అధికారి కే అనురాధ, తెలంగాణ వ్యవసాయ అధికారుల సంఘం రాష్ట్ర కోశాధికారి రవీందర్, తెలంగాణ వ్యవసాయ అధికారుల సంఘం జిల్లా కోశాధికారి కృష్ణారెడ్డి ఇతర సభ్యులు దేవేందర్ రెడ్డి పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ఐదవ తరగతి విద్యార్థులకు 80 దుప్పట్లు పంపిణీ చేయడం జరిగింది. నెక్కొండ తాసిల్దార్ రాజ్ కుమార్,మండల ఎంపీడీవో ప్రవీణ్ కుమార్ మోడల్ స్కూల్ ప్రిన్సిపల్ మమత ఇతర ఉపాధ్యాయులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా వ్యవసాయ అధికారి, రాష్ట్ర వ్యవసాధికారి సంఘం వైస్ చైర్మన్ అనురాధ మాట్లాడుతూ రాష్ట్ర వ్యవసాయ అధికారుల సంఘం తరఫున అనేక కార్యక్రమాలు ఉద్యోగస్తుల యోగక్షేమాలతో పాటు ఇతర సామాజిక కార్యక్రమాలు కూడా చేపట్టడంలో భాగంగా దుప్పట్లు పంపిణీ చేయడం జరిగిందని తెలియజేశారు. విద్యార్థులందరూ సద్వినియోగపరుచుకొవాలని కోరారు.తహసిల్దార్ మాట్లాడుతూ వ్యవసాయ అధికార సంఘం సభ్యుల్ని అభినందించారు. ఈ దుప్పట్లు పంపిణీ చేయడాన్ని ఉపాధ్యాయులు విద్యార్థులు సంతోషం వ్యక్తం చేశారు.

## నూతన వధూవరులను ఆశీర్వదించిన గోగుల రాణా ప్రతాప్ రెడ్డి

**చెన్నారావుపేట,డిసెంబర్ 14,తరంగాలు:**



చెన్నారావుపేట మండలం లింగాపురం గ్రామానికి చెందిన వెంగలదాసు వీరస్వామి- ఉమరాణి దంపతుల కూతురు రోజా-శ్రీమన్ వివాహా వేడుకలో బీజేపీ జిల్లా ప్రధాన కార్యదర్శి డాక్టర్ గోగుల రాణా ప్రతాప్ రెడ్డి పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించారు.ఈ కార్యక్రమంలో చెన్నారావుపేట మండల అధ్యక్షులు దుంకదువ్వ రంజిత్,సన్నిహితులు, నాయకులు, తదితరులు పాల్గొన్నారు.